AKHANDA BHOOMI
అఖండ భూమి
సంచలన దినపత్రిక
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు,
నియోజకవర్గం ఇన్చార్జీలు,మండల విలేకరులు కావలెను.
జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
కొత్తవారికి అవకాశం కలదు.
మరిన్ని వివరాలకు వెంటనే సంప్రదించండి.



యం. ఈశ్వరయ్య గారు
ఇట్లు
అఖండ భూమి
చీఫ్ ఎడిటర్
కర్నూలు జిల్లా,
ఆంధ్రప్రదేశ్
సెల్ : 9441626873,, 8333857773

AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య

సంచలన దినపత్రిక




సంపుటి : 02, సంచిక : 234 కర్నూలు : ఛీఫ్ ఎడిటర్ ఈశ్వరయ్య సెల్ : 9441626873, 8333857773, 03 సెప్టెంబరు 2024 పేజీలు : 8, వెల : రూ. 2

Eswaraiah : Cheif-Edit or Published : Kurnool, nandyala, ananthapuram, Prakasam, bapatla, gunturu, Alluri sitaramaraj, Ambedkar Kona sema, East Godavari, West Godavari, Kakinada, anakapalli,

## ప్రధాని మోడీతో మాట్లాడా

### సాయం చేస్తామని హామీ ఇచ్చారు

ఆంధ్రప్రదేశ్/తెలంగాణ(**అఖండ భూమి**)




## కూటమి ప్రభుత్వ 'పవర్ ఇంజన్' పవన్ కల్యాణే

### పుట్టినరోజు శుభాకాంక్షల వెల్లువ

అమరావతి (**అఖండ భూమి**)
జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియా(ఎక్స్) వేదికగా ప్రముఖులు శుభాకాంక్షలు చెబుతున్నారు.




## ఇళ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం

### వరద బాధిత ప్రాంతాలను స్వయంగా పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ (**అఖండ భూమి**)



రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదలపై ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో మంత్రులు, అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. అంతకుముందు వరద బాధిత ప్రాంతాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. భారీ వరదల కారణంగా ఇళు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. నష్టపోయిన వారి వివరాలు సేకరించాలని అధికారులను ఆదేశించారు. ప్రతిపక్షం సూచనలు ఇస్తే స్వీకరిస్తామని చెప్పారు. మరో 5 రోజులు మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విధుల్లో అధికారులు నిర్లక్ష్యం చేస్తే సహించబోమని స్వీట్ వార్నింగ్ ఇచ్చారు. ఈ క్రమంలో భారీ వర్షాలు, వరదల కారణంగా మరణించిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున నష్టపరిహారం అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. గతంలో రూ. 4 లక్షలుగా ఉన్న నష్టపరిహారాన్ని రూ. 5 లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు.

# జలదిగ్బంధంలో 2.76 లక్షల మంది..

- మరోసారి సీఎం చంద్రబాబు క్షేత్రస్థాయి పర్యటన
- బోట్లు, హెలికాప్టర్ల ద్వారా సహాయక చర్యలు
- బాధితులకు సీఎం చంద్రబాబు భరోసా

విజయవాడ(**అఖండ భూమి**)
విజయవాడలోని సింగ్‌నగర్ ప్రాంతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు రెండోసారి పర్యటించారు. భారీ వరదలు జనజీవనాన్ని చిన్నాభిన్నం చేయడంతో సోమవారం సహాయక చర్యలను పర్యవేక్షించారు. క్షేత్రస్థాయిలో






## 20 జిల్లాల్లో వరద బీభత్సం..

### 15 మంది మృతి

అమరావతి (**అఖండ భూమి**)
రాష్ట్రంలో వరదలు బీభత్సం సృష్టించాయి. రెండు, మూడు రోజులుగా కుండపోత వర్షం




## వరద ప్రభావితాప్రాంతానికి మాజీ సీఎం జగన్

విజయవాడ(**అఖండ భూమి**)
మానవ తప్పిదం వల్లే విజయవాడకు వరదలు వచ్చాయని మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి అన్నారు. వరద ప్రభావితానికి గురైన విజయవాడ సింగ్‌నగర్‌లో ఆయన పర్యటించారు. వరద ప్రాంతాలను పరిశీలించారు. బాధితులను పరామర్శించారు. వరద సహాయక చర్యలను అడిగి




# జాతీయ విపత్తుగా పరిగణించండి..

### ప్రధాని మోడీకి సీఎం రేవంత్ విజ్ఞప్తి

తెలంగాణ (**అఖండ భూమి**)
ఖమ్మం జిల్లాలోని వరద బాధిత ప్రాంతాలను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. అనంతరం ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో అధికారులతో సీఎం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంక్షోభ సమయంలో మంత్రులంతా ప్రజల వద్దే.. అందుబాటులో ఉండాలని సూచించారు. వరద ప్రాంతాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. రాష్ట్రంలో వరదల కారణంగా ఇప్పటివరకు 16 మంది చనిపోయారని తెలిపారు. అలంతేకాదు..




## తెలుగు రాష్ట్రాల్లో వరదలపై స్పందించిన ఏఐసీసీ అగ్రనేత



అమరావతి (**అఖండ భూమి**)
ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో వరదలపై ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ట్విట్టర్ వేదికగా స్పందించారు. వరదల వల్ల ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు సానుభూతిని తెలియజేశారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు కారణంగా తెలుగు రాష్ట్రాలు అతలాకుతలం అవుతున్నాయి. భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో పలు జిల్లాల్లో వరద బీభత్సం సృష్టించింది. ఈ వరదల్లో వాగులు, వంకలు

## తెలుగు రాష్ట్రాలకు పొంచి ఉన్న మరో అల్పపీడన గండం




ఆంధ్రప్రదేశ్/తెలంగాణ(**అఖండ భూమి**)
తెలంగాణ, ఏపీ రాష్ట్రాలు ఇప్పటికే భారీ వర్షాలు, వరదలతో అతలాకుతలం అవుతున్న సంగతి తెలిసిందే. అయితే భారత వాతావరణ శాఖ రెండు తెలుగు రాష్ట్రాలకు మరో హెచ్చరిక జారీ చేసింది. సెప్టెంబర్ 5 నాటికి పశ్చిమ బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశాలు ఉన్నట్లు వాతావరణశాఖ అధికారులు తెలిపారు. రాజస్థాన్ లోని జైసల్మేర్ నుండి తెలంగాణ మీదుగా ఈ ఉపరితల ద్రోణి

## తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలకు 432 రైళ్లు రద్దు.. బస్సు సర్వీస్‌లు సైతం

ఆంధ్రప్రదేశ్/తెలంగాణ(**అఖండ భూమి**)
తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు, వరదల కారణంగా ఇప్పటి వరకు 432 రైళ్లు రద్దు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. అలాగే 140 రైళ్లు దారి మళ్లించినట్లు వెల్లడించింది.
దీంతో పాటు మరో 13 రైళ్లను పాక్షికంగా రద్దు చేసినట్లు పేర్కొంది. రద్దయిన వాటిలో పలు పాసింజర్ రైళ్లు, సూపర్



# జలదిగ్బంధంలో 2.76 లక్షల మంది..

## బాధితులకు సీఎం చంద్రబాబు భరోసా

పర్యటన పరిస్థితిని గమనించారు. దాదాపు 2.76 లక్షల మంది జలదిగ్బంధంలో ఉన్నారని.. సీఎం చంద్రబాబుకు ఈ సందర్భంగా అధికారులు వివరించారు. కాగా, ఆదివారం అర్ధరాత్రి అధికారులతో కలిసి సింగ్‌నగర్ ప్రాంతాన్ని పరిశీలించిన విషయం తెలిసిందే. బాధల్లో ఉన్న ప్రజలకు ధైర్యం చెప్పాలనే రాత్రి అని కూడా లెక్కచేయకుండా సింగ్‌నగర్ వెళ్ళానని స్వయంగా చంద్రబాబు చెప్పుకొచ్చారు.

సమయం కొంచెం ముందు వెనుక అయినా ప్రతీ ఒక్కరినీ రక్షించి తీరుతామని సీఎం భరోసా ఇచ్చారు. తక్షణమే అధికారులతో మాట్లాడి సోమవారం ఉదయం నుంచి బోట్లు, హెలికాప్టర్ల ద్వారా సహాయక చర్యలు చేపట్టారు. ఎవరూ అధైర్య పడొద్దని... అండగా ఉంటానని బాధితులకు సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం సూచించిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. పరిస్థితులు చక్కదిద్దే వరకు బాధితుల మధ్యనే ఉంటానని ఆయన ప్రకటించారు.

# కూటమి ప్రభుత్వ 'పవర్ ఇంజన్' పవన్ కళ్యాణే

## పుట్టినరోజు శుభాకాంక్షల వెల్లువ

ఇప్పటికే టీడీపీ అధినేత చంద్రబాబు, మంత్రులు నారా లోకేష్, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేశ్ సహా ఎంపీలు, ఎమ్మెల్యేలు అనేకమంది విష్ చేశారు. తాజాగా.. మాజీ మంత్రి గంటా శ్రీనివాస రావు.. నెట్టింట పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఆసక్తికర పోస్టు పెట్టారు. 'గెలుపు, ఓటములకు వెరవని వ్యక్తిత్వం. నిజాయితీకి నిలువుటద్దం. అన్యాయాన్ని ప్రశ్నించే ఆవేశం. ఎదిగినా కొద్దీ ఒదిగి ఉండే మనస్తత్వం, మంచితనం. రాజకీయ రంగస్థల చరిత్ర చరిత్ర ఎరుగని విధంగా వందశాతం స్ట్రైక్ రేట్‌తో ప్రత్యర్థుల నోళ్లు మూయించి విజయానికే కొత్త నిర్వచనాన్ని పరిచయం చేసిన పొలిటికల్ గేమ్ చేంజర్. కూటమి ప్రభుత్వ పవర్ ఇంజన్, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ గారికి హార్దిక జన్మదిన శు భాకాంక్షలు'

# 20 జిల్లాల్లో వరద బీభత్సం.. 15 మంది మృతి

కురిసింది. దీంతో వాగులు, వంకలు పొంగాయి. చాలా ప్రాంతాల్లో వరద నీళ్లు ఇళ్లలోకి చేరాయి. వాగులు, వంకలు ఉప్పొంగి ఊళ్లపై విరుచుకుపడ్డాయి. పలుచోట్ల రోడ్లపై వాగులు ఉధృతంగా ప్రవహించాయి. రాష్ట్రం వ్యాప్తంగా చాలా ప్రాంతాలు వరద ముంపుకు గురయ్యారు. ఈ వరదల్లో ఇప్పటి వరకు 15 మంది మృతి చెందినట్లు అధికార వర్గాలు తెలిపారు. మరో ముగ్గురు వరద నీటిలో గల్లంతయ్యారని పేర్కొన్నారు. మొత్తం 20 జిల్లాల్లో భారీగా పంట నష్టం జరిగినట్లు అంచనా వేశారు. 3,79,115 ఎకరాల్లో వ్యవసాయ పంట నీట మునిగినట్లు తేల్చారు. 34 వేల ఎకరాల్లో ఉద్యానపంటలు ధ్వంసమయ్యాయని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1067.57 కిలో మీటర్ల మేర రోడ్లు దెబ్బతిన్నట్లు అధికారులు రిపోర్టు తయారు చేశారు. ఈ మేరకు ప్రభుత్వానికి అందజేశారు.

# వరద ప్రభావితాప్రాంతానికి మాజీ సీఎం జగన్

తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వర్షాలపై వాతావరణ శాఖ ఆగస్టు 28నే హెచ్చరించిందని, వరదలపై ప్రభుత్వం ముందస్తు జాగ్రత్తలు తీసుకోలేదని విమర్శించారు. ప్రజలను అప్రమత్తం చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సకాలంలో ప్రభుత్వం స్పందించి ఉంటే ఇంత ముంపు ఉండేదికాదన్నారు. చంద్రబాబు ఇంటిని కాపాడేందుకు విజయవాడను ముంచేశారన్నారు. విజయవాడ ప్రజలకు ఈ ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లక్షమంది నిర్వాసితులకు ఏర్పాటు చేసిన క్యాంపులు సరిపోవన్నారు. తక్షణమే మరికొన్నింటిని ఏర్పాటు చేయాలని సూచించారు. వరద బాధితులకు వెంటనే ఆర్థిక సాయం అందజేయాలని జగన్ డిమాండ్ చేశారు.

# జాతీయ విపత్తుగా పరిగణించండి..

ఈ వరదల వల్ల రూ.వేల కోట్ల ఆస్తి నష్టం జరిగిందని చెప్పారు. లక్షల ఎకరాల్లో పంటనష్టం జరిగి రైతులు కోలుకోలేని పరిస్థితి దాపురించిందని అన్నారు. పాలేరు ప్రాంతంలోని రాజీవ్ గృహకల్ప ప్రజల పరిస్థితి స్వయంగా చూశానని.. అండగా ఉంటామని హామీ ఇచ్చామని తెలిపారు. వరద ప్రాంతాల్లో అంటువ్యాధుల పట్ల ప్రజలతో పాటు అధికారులు సైతం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో తిరిగుతూ వరద నష్టాన్ని అంచనా వేస్తున్నామని వెల్లడించారు. అంటు వ్యాధులు ప్రబలకుండా నిత్యం జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎన్ని ముందస్తు చర్యలు తీసుకున్నా.. కొంత నష్టం తప్పలేదని అన్నారు. అధికార యంత్రాంగం పనితీరు, ముందస్తు చర్యల కారణంగా ప్రాణ నష్టం జరుగకుండా చూసుకోగలిగామని అభిప్రాయపడ్డారు. గత మూడ్రోజులుగా మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు ప్రజల్లోనే ఉన్నారని స్పష్టం చేశారు. సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో జరిగిన నష్టాన్ని ఇప్పటికే అంచనా వేశామని తెలిపారు. ఈ సంక్షోభ సమయంలో తెలంగాణకు అండగా ఉండాలని.. ఆదుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ విజ్ఞప్తి చేశామని అన్నారు. దీనిని జాతీయ విపత్తుగా పరిగణించాలని కోరామని తెలిపారు. మొత్తం తెలంగాణ వ్యాప్తంగా వరదల వల్ల రూ.5,430 వేల కోట్ల నష్టం జరిగిందని వెల్లడించారు. స్వయంగా వరద బాధిత ప్రాంతాల్లో పర్యటించాలని ఈ సందర్భంగా ప్రధానిని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి సమయంలో రాజకీయాలకు అతీతంగా ఆలోచించాలని కోరారు. తక్షణమే రాష్ట్రానికి నిధులు విడుదల చేయాలని కేంద్రాన్ని సీఎం రేవంత్ రెడ్డి రిక్వెస్ట్ చేశారు. అంతేగాకుండా.. దెబ్బతిన్న రోడ్లు త్వరగా పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అకాల విపత్తు కారణంగా రాష్ట్ర ప్రజలు అల్లకల్లోలం అవుతుంటే.. వరదలతో కేసీఆర్ బురద రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. కష్టాల్లో ఉన్న ప్రజల వద్దకు వెళ్లడం కేసీఆర్ బాధ్యత అని గుర్తుచేశారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు రాజకీయాలు చేయడం కరెక్ట్ కాదని చురకలు అంటించారు. ఏ రాష్ట్రంలో అయినా ప్రజలకు కష్టం వల్లే అక్కడికి ప్రభుత్వం కంటే ముందు ప్రతిపక్షాలు వెళ్లాలి కానీ.. ఇక్కడ పరిస్థితి రివర్స్ ఉందని అసహనం వ్యక్తం చేశారు. ప్రజల కష్టాలు పట్టించుకోకపోగా.. విపక్షాలు విమర్శలు చేయడం దురదృష్టకరం అని అన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న కేటీఆర్, ఫామ్‌హౌజ్‌లో రెస్ట్ తీసుకుంటున్న కేసీఆర్‌లు.. ప్రజల్లో తిరుగుతున్న మంత్రులపై విమర్శలు చేయడం దారుణమని విమర్శించారు.

# ప్రధాని మోడీతో మాట్లాడా

## సాయం చేస్తామని హామీ ఇచ్చారు

తెలుగు రాష్ట్రాల్లో వరద కష్టాలపై మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు విచారం వ్యక్తం చేశారు. వ్యక్తిగత పెన్షన్ నుంచి రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సహాయ నిధులకు రూ.5 లక్షల చొప్పున సహాయం అందజేశారు. కుండపోత వర్షాలు, ఉధృతమైన వరదలతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వాటిల్లుతున్న నష్టం నన్ను తీవ్రంగా కలచివేసిందని పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. 'ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఫోన్ చేసి రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుత పరిస్థితిని వివరించి, వెంటనే ఆదుకోవాలని విజ్ఞప్తి చేశాను. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ఇప్పటికే మాట్లాడాను, అక్కడి ప్రభుత్వాల యంత్రాంగాలతో, కేంద్ర అధికారులు టచ్‌లో ఉన్నారని ప్రధానమంత్రి చెప్పారు. రెండు రాష్ట్రాలకు తగిన సహాయ సహకారాలు అందజేస్తామని ప్రధానమంత్రి హామీ ఇచ్చారు. నా వంతు సహకారంగా నా వ్యక్తిగత పెన్షన్ నుంచి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధికి ఐదు లక్షల రూపాయలు, తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి ఐదు లక్షల రూపాయలు సహాయ చర్యల నిమిత్తం పంపించాను. ఈ కష్టకాలంలో ఇబ్బందుల్లో ఉన్న వారిని ఆదుకోవడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నాను. యువత కూడా పెద్ద ఎత్తున ముందుకొచ్చి సహాయక చర్యల్లో పాల్గొనాలని కోరుతున్నాను. మా కుమారుడు ముప్పవరపు హర్షవర్ధన్ నిర్వహిస్తున్న ముప్పవరపు ఫౌండేషన్ తరపున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధికి మరో రూ 2.5 లక్షలు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ 2.5 లక్షలు అందజేశారు. మా కుమార్తె దీపా వెంకట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వర్ణ భారత్ ట్రస్ట్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ 2.5 లక్షలు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ 2.5 లక్షలు అందజేశారు' అని వెంకయ్య నాయుడు పేర్కొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలకు 432 రైళ్లు రద్దు.. బస్సు సర్వీస్‌లు సైతం

ఫాస్ట్, ఎక్స్‌ప్రెస్ రైళ్లు కూడా ఉన్నాయి.

ఇంటికన్నె- కేసముద్రం రైల్వే ట్రాక్ మరమత్తులు

వర్షాల కారణంగా తెలంగాణలోని కేసముద్రం మండలంలోని ఇంటికన్నె-కేసముద్రం రైల్వే స్టేషన్ల మధ్య రైల్వే ట్రాక్ పూర్తిగా ధ్వంసం అయింది. దీంతో ఈ రూట్‌లో రైళ్లు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. దీంతో యుద్ధ ప్రాతిపదికన రైల్వే అధికారులు మరమత్తులు చేపడుతున్నారు. ఈ క్రమంలోనే దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ ఘటన స్థలానికి చేరుకొని స్వయంగా పర్యవేక్షించారు. 418, 432 కిలోమీటర్ వద్ద పట్టాలు బాగా దెబ్బతిన్నాయని, ఈ మార్గంలో మొత్తం ఐదు చోట్ల పట్టాలు ధ్వంసం అయ్యాయని, వాటి మరమత్తు పనులు పూర్తి చేస్తున్నామని ఆయన తెలిపారు. నాలుగు చోట్ల పునరుద్దరణ పనులు ముగిశాయని వెల్లడించారు.

వందలాది బస్సు సర్వీసులు రద్దు

వర్షాల కారణంగా హైదరాబాద్ విజయవాడ మధ్య రోడ్డు రవాణా వ్యవస్థ స్తంభించిపోయింది. తెలంగాణ ఆర్టీసీ ఇప్పటి వరకు 560 పైగా సర్వీసులను రద్దు చేసింది. ఖమ్మం 160, వరంగల్ 150, రంగారెడ్డి జిల్లాలో 70 పైగా బస్సులను నిలిపివేసినట్లు ఆర్టీసీ అధికారులు వెల్లడించారు.

# తెలుగు రాష్ట్రాలకు పొంచి ఉన్న మరో అల్పపీడన గండం

కొనసాగనుందని వివరించారు. కోస్తాంధ్ర తీరానికి అతి చేరువలో ఏర్పడే అల్పపీడనం వల్ల ఏపీ, తెలంగాణలో మళ్ళీ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం కురుస్తున్న కుండపోత వర్షాలకు రెండు రాష్ట్రాల మధ్య రాకపోకలు నిలిచి పోయాయి. తెలంగాణలో ఖమ్మం జిల్లా జలమయం కాగా, ఏపీలో విజయవాడలోని లోతట్టు ప్రాంతాలు నీటిలో మునిగి పోయాయి. వాగులు వంకలు పొంగి పొర్లి, రహదారులు తెగి అనేక గ్రామాలకు సంబంధాలు తెగిపోయాయి. ఇంకా చాలా గ్రామాలు కరెంట్ లేక చీకట్లో ఉన్నాయి. పొంగి పొర్లుతున్న వాగులు, ఉపనదుల్లో చిక్కుకొని పలువురు మరణించారు. అయితే మరో 12 గంటల్లో వర్షాల తీవ్రత తగ్గే అవకాశం ఉందంటూ ప్రకటిస్తూనే.. మరో అల్పపీడన గండం పొంచి ఉందని వాతావరణశాఖ చెప్పడం తెలుగు రాష్ట్రాల ప్రజల్లో గుబులు రేపుతోంది

# తెలుగు రాష్ట్రాల్లో వరదలపై స్పందించిన ఏఐసీసీ అగ్రనేత

ఉప్పొంగి, చాలా చోట్ల బ్రిడ్జిలు సైతం కొట్టుకొని పోయాయి. దీంతో ఆయా జిల్లాల్లో గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వర్షాలు, వరదలు కారణంగా చాలా మంది నీటిలో కొట్టుకుపోయారు.

దీనిపై రాహుల్ గాంధీ.. ఎడతెగని వర్షాలు, వినాశకరమైన వరదలను భరిస్తున్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజలతో నా ఆలోచనలు ఉన్నాయని అన్నారు. ఈ వరద ప్రమాదంలో తమ ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వరద ప్రభావ ప్రాంతాల్లో సహాయ చర్యలు కొనసాగుతున్నాయని, సహాయక చర్యలకు మద్దతుగా అందుబాటులో ఉన్న అన్ని వనరులను సమీకరించాలని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను కోరారు. ఇక సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు, పునర్నిర్మాణ ప్రక్రియను ప్రారంభించేందుకు తెలంగాణ ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషి చేస్తోందని తెలిపారు. ఈ విపత్తులో నష్టపోయిన వారందరికీ సమగ్ర పునరావాస ప్యాకేజీలను త్వరగా అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని రాహుల్ గాంధీ కోరారు.

# ఏం చేయాలో సీఎం చంద్రబాబుకు తెలుసు

## మంత్రి నిమ్మల

విజయవాడ

వరద పరిస్థితులపై సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అధికారులకు ఆదేశాలు ఇస్తున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. సోమవారం మంత్రి నిమ్మల కృష్ణా జిల్లా కరకట్టలోని మంతెన సత్యనారాయణ రాజు ప్రకృతి వైద్యశాలను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం అక్కడ మీడియాతో మాట్లాడారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జరిగిన తప్పిదాలే ఈ విపత్కర పరిస్థితులకు కారణమని అన్నారు. గత ప్రభుత్వం బుడమేరు లైనింగ్ పనులు కూడా చేయలేదు అని అసహనం వ్యక్తం చేశారు. బుడమేరుకు మూడుచోట్ల గండ్లు పడ్డాయని అన్నారు. ప్రస్తుతం మరమ్మత్తులు చేస్తున్నట్లు తెలిపారు. వరద ప్రాంతాల్లో సమర్థవంతంగా సహాయక చర్యలు అందిస్తున్నట్లు చెప్పారు. సంక్షోభ సమయంలో ఎలా పనిచేయాలో సీఎం చంద్రబాబుకు తెలుసని.. ప్రజలను ఆదుకోవడమే మా ముందున్న లక్ష్యం అని అన్నారు. వైసీపీ నేతల విమర్శలు పట్టించుకునే సమయం మాకు లేదని విమర్శించారు

# మచ్చలేని మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి 15వ వర్ధంతి

## ఎంపీటీసీ "లోకుల సోమగాంధీ", సర్పంచ్ "కిముడు సత్యనారాయణ"



కొయ్యూరు అల్లూరి జిల్లా **(అఖండ భూమి)**
మచ్చలేని మహానేత పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డిని ఎంపీటీసీ లోకుల సోమగాంధీ, సర్పంచ్ కి మూడు సత్యనారాయణ అన్నారు వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి కార్యక్రమాన్ని మండలంలో వెలగల పాలెం పంచాయతీలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఎంపీటీసీ సోమ గాంధీ సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ పేద ప్రజల యొక్క ఆశాదీపం అయిన వైయస్ రాజశేఖర్ రెడ్డి నిత్యం ప్రజల గుండెల్లో కొలువై ఉన్నారని వారు అన్నారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో ఎవరికీ అందనంత ఎత్తులో వైయస్సార్ నిలిచారని అన్నారు ముఖ్యంగా యువతకు ఫీజు రీఎంబర్స్మెంట్ వంటి పథకాలను ప్రవేశపెట్టి వారి జీవితాలను బంగారు బాటలుగా మలిచారని కొనియాడారు అదే బాటలో మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కూడా పేద ప్రజలపై సంక్షేమ ముద్ర తీసుకున్న మహానేత అని అన్నారు ఈ కార్యక్రమంలో శరభన్నపాలెం ఉప సర్పంచ్ సంపరి త్రిమూర్తులు దారకొండ ఇగ్రేసు సుర్ల సత్తిబాబు పంద్ర నాగరాజు షేక్ బొకోరా బాబు పోతురాజు గున్నరావు గంగా పవన్ జోగిరాజు తదితరులు పాల్గొన్నారు

# డిప్యూటీ సీఎం పుట్టినరోజు వేడుకలు...

## వాడవాడలా పండగ వాతావరణం

ఎస్ రాయవరం **(అఖండ భూమి)**
పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా గెడ్డం బుజ్జి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు వాడ వాడల గ్రామాలలో పండగ వాతావరణం నెలకొంది అంటూ ప్రతి జనసైనకుడు ఇంటి దగ్గర పవన్ కళ్యాణ్ చిత్రపటం ముందు కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుక





నిర్వహించారు. ఆయన ఆశయాలకు సిద్ధాంతాలకు ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు చెప్పిన మాటలు చేతల్లో చూపిస్తున్న వ్యక్తి ఎవరంటే మన ప్రియతమా నాయకుడు మన పవన్ కళ్యాణ్ అంటే ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు పుట్టినరోజు సందర్భంగా ఎస్ రాయవరం , పాయకరావుపేట, కోటవురట్ల, నక్కపల్లి మండలాల్లో మొక్కల నాటి. రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసిన అభిమానులు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల మండల ప్రెసిడెంట్ సెక్రటరీలు జనసైనికులు పాల్గొనడం జరిగింది.

# వరి పంట పొలాలని పరిశీలించిన తాసిల్దార్...



ఎస్ రాయవరం**(అఖండ భూమి)**
గ్రామం శివారులో వరి పొలాలను మండల తహసీల్దార్ విజయ కుమార్,మండల వ్యవసాయాధికారి సౌజన్య,ఏ ఈ ఇరిగేషన్ సందర్శించడం జరిగింది. రైతులకు కొన్ని సూచనలు చేయడమైనది నీట మునిగిన పొలాలు త్వరగా పుంజుకోవడానికి 5 సెంట్ల నారుమడికి 1 కిలో యూరియా ం 1 కిలో మ్యూరేట్ ఆఫ్ పొటాష్ పైపాటుగా వేయాలి. తరువాత లీటరు నీటికి 2 గ్రా.కార్బెండిజంంమాంకోజెబ్ కలిపి పిచికారీ చేయాలి.
పిలకలు కట్టే దశలో నీరు బయటకు తీసిన వెంటనే ఎకరాకు 20 కిలోల యూరియా ం 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ పైపాటు గా వేయడం వల్ల పంట త్వరగా పుంజుకుంటుంది మరియు నష్టంచాలావరకు తగ్గుతుంది. ఈ వాతావరణం లో ఆశించే తెగుళ్ళ నివారణకు లీటరు నీటికి 1 గ్రా'కార్బెండిజం లేక 2 గ్రా. కార్బెండిజం ం మాంకోజెబ్ కలిపి పిచికారీ చేయాలి. రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. రెవెన్యూ సిబ్బంది వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# కసిమిలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

గొలుగొండ అనకాపల్లి జిల్లా**(అఖండ భూమి)**
అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం లో జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మండలంలోని కసిమి గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు ఇబ్బందులు పడుతున్న గిరిజన ప్రజలకు గేదెల రామకృష్ణ ఆధ్వర్యంలో నిత్యవసరాలు పంపిణీ చేశారు.



ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి హాజరైన జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. వర్షాలతో ఇబ్బందులు పడుతున్న గిరిజన ప్రాంత ప్రజలకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు గండెం దొరబాబు, గొలగొండ మండల యూత్ అధ్యక్షులు వాసు వెంకటేష్, బోయిన చిరంజీవి, ఐటీడీపీ అల్లు నరేష్, కసిమి పంచాయతీ అధ్యక్షులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఊరు వాడ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు

## కేక్ కట్ చేసి మొక్కల నాటి చీరలు పంపిణీ చేసిన జనసైనికులు

## "గూడెం లక్ష్మణ్ ""సాగిన బుజ్జిబాబు "



కొయ్యూరు అల్లూరి జిల్లా **(అఖండ భూమి)**
జనసేన పార్టీ అధినేత రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ 56వ పుట్టినరోజు వేడుకలు కొయ్యూరు మండలంలో రాజేంద్ర పాలెం ,రావాణాపల్లి, ఆడాకుల, శరభన్నపాలెం , రత్నంపేట తోపాటు వివిధ గ్రామాల్లో జనసైనికులు వీర మహిళలు ఘనంగా నిర్వహించారు. మండలంలో రాజేంద్రపాలెం గ్రామంలో బూత్ కమిటీ చైర్మన్ సాగిన బుచ్చిబాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేసి పర్యావరణ



పరిరక్షణ కోసం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు గూడెం లక్ష్మణ్ , బూత్ కమిటీ చైర్మన్ సాగిన బుచ్చిబాబు, మండల మహిళా అధ్యక్షురాలు సెగ్గే భావన సాయి జయంతి మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం నిరంతరం శ్రమించే నాయకుడిని ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అలాగేరాష్ట్ర ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ ను చూడాలన్నది జనసైనికుల ఆకాంక్ష అని వారు అన్నారు. మన్యంలో జనసేన పార్టీని అభివృద్ధి పరిచేందుకు అరకు పార్లమెంట్ పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ వంపూరు గంగులయ్య ఎనలేని కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా వారు తెలిపారు ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ పీటా సుధీర్ బాబు, గూడెపు శేషుబాబు , దుచ్చరి రమేష్, జుర్రా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు" వైయస్ రాజశేఖర్ రెడ్డి"

## ఎంపిపి "బడుగు రమేష్ "జడ్పిటిసి"వార నూకరాజు"



కొయ్యూరు అల్లూరి జిల్లా **(అఖండ భూమి)**
రాష్ట్రంలో అన్ని రంగాలను అభివృద్ధి చేయడమే కాకుండా ప్రజా సంక్షేమానికి ఊపిరి పోసిన మహానేత స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డిని ఎంపీపీ బడుగు రమేష్ జడ్పీటీసీ ద్వారా నూకరాజు మండల పార్టీ అధ్యక్షుడు జల్లిబాబులు అన్నారు వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా మండలంలో నల్లగొండ గ్రామంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఎంపిపి రమేష్ మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి దేశంలో ఏ నాయకుడు పరిపాలించిన విధంగా పరిపాలన అందించడంతో ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఆయన అన్నారు అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం కాకుండా ప్రజా సంక్షేమానికి ఊపిరి పోసారన్నారు వైయస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేద ప్రజల అభ్యున్నతికి ఎంతగానో దోహదం చేశాయని అన్నారు విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ఆరోగ్యశ్రీ వంటి పథకాలు ద్వారా పేదలకు అండగా నిలిచారన్నారు ముస్లిం మైనార్టీల అభివృద్ధి కోసం రిజర్వేషన్ ప్రవేశపెట్టి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తెలిపారు అటువంటి గొప్ప మహా నాయకుడు మన మధ్య లేకపోయినప్పటికీ ఆయన ప్రవేశపెట్టిన పథకాలు ప్రజల మనసుల్లో ఎప్పటికీ చిరస్థాయిగానే నిలిచి ఉంటాయని కొనియాడారు వైయస్ బాటలోనే ఆయన కుమారుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పైనుంచి సంక్షేమ పథకాలను ముందుకు తీసుకు వెళ్ళాడు కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం హామీలు కుప్పించిందే గాని నేటికీ ఏ ఒక్కటి కూడా అమలు చేయకపోవడం బాధాకరమన్నారు వైఎస్ రాజశేఖర్ రెడ్డి తన హాయములో ఇచ్చిన మాటను తూచా తప్పకుండా నెరవేర్చాలని పేర్కొన్నారు ఆపద్బాంధవుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి రెండవసారి అధికారులు చేపట్టిన రెండు మూడు నెలలకే మరణించడం బాధాకరమన్నారు నేటికీ ఆయన బ్రతికుంటే రాష్ట్రం అభివృద్ధి పథంలో ఎంతో సాధించేది అన్నారు అసలు రాష్ట్రమే విడిపోకుండా ఉండేదని అన్నారుగతంలో ఎంతమంది మన రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వ్యవహరించాలని వైయస్ అందించిన పాలన ఈ ముఖ్యమంత్రి అందించలేదని అన్నారు పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషిచేసిన మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డిని కొనియాడారు. ఎన్నికల వాగ్దానాలతో పాటు చెప్పండి కూడా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజల అభ్యున్నతికి పాటు పడ్డారని కొనియాడారు వైయస్ ఆశయాలను వైయస్ జగన్మోహన్ రెడ్డి ముందుకు తీసుకువెళ్లి ఆంధ్ర రాష్ట్రాన్ని సంక్షేమ రాష్ట్రంగా తీర్చిదిద్దారని ఈ సందర్భంగా పేర్కొన్నారు పేద ప్రజలకు ఎవరైతే సహాయ సహకారాలు అందిస్తారు అటువంటి ప్రభుత్వాలను ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని తెలిపారు కార్యక్రమంలో వైసీపీ అప్పన వెంకటరమణ మాజీ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ జైతి రాజులమ్మ మాజీ బీసీ డైరెక్టర్ గాడి నాగమణి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి సత్యనారాయణ అధ్యక్షులు రేగటి ముసలి నాయుడు మండల కన్వీనర్ బండి సుధాకర్ స్థానిక సర్పంచ్ జంప రాజకుమారి సర్పంచ్ కూడా రాజబాబు వైయస్సార్ పార్టీ నాయకులు సాంఘికనబాబు తదితరులు పాల్గొన్నారు

# భారీ వర్షాల కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రజలని ఆదుకోవాలి - సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డిమాండ్

పాల్వంచ,**(అఖండ భూమి)**
గత రెండు రోజులుగా జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లాలోని పంట పొలాలు పత్తి మొక్కజొన్న లాంటి పంటలతో రైతులు తీవ్రంగా నష్టపోయారని వారి అదుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో పాల్వంచలో కొత్త ఫారెస్ట్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు,అఖిలభారత రైతుకూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా కోశాధికారి జక్కుల రాంబాబులు మాట్లాడుతూ....భారీ




వర్షాల మూలంగా జిల్లాలోని రైతులు వేలాది ఎకరాల పత్తి చేలు,మొక్కజొన్న పొలాలు నష్టపోయాయని అలాగే పశు వుల మేయడానికి మేత లేక నష్టం తీవ్రంగా జరిగిందని, వాగుల్లో పడి కొట్టుకుపోయి అనేక పశువులు మృతి చెందాయని,కరెంటు మోటర్లు కొట్టుకుపోయాయని,రోడ్లు, కల్వర్టులు కొట్టుకుపోయాయని దీంతో ప్రజలు తీవ్రంగా నష్టపోయారన్నారు. వాగులు వంకలు పొంగి పొర్లడంతో రాకపోకలు బంద్ అయి తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారని,ఈ వర్షాలకు వాగులో పడి వందలాది పశువులు కొట్టుకుపోయి మృతి చెందాయని కార్మికుల ఆటోలు కూడా వాగులో కొట్టుకుపోయాయని సందర్భాలు ఉన్నాయని ఈ వర్షాల కారణంగా పత్తి పొలాలలో ఇసుక మేటలేసి మొక్కలు వేర్లతో సహా బయటికి వచ్చి వేలాది ఎకరాల పంట నష్టం జరిగిందని అన్నారు. ఈ వర్షాల కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని,ఆర్థిక నష్టంలో అప్పుల్లో కూరుకు పోయారని అన్నారు.వరదల్లో చిక్కుకుపోయిన ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాలని నష్టపోయిన ప్రజలని రైతులని కార్మికులని ఆదుకోవాలని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.అప్పులు చేసి పెట్టుబడి పెట్టి కన్నబిడ్డలా సాగు చేసుకుంటున్న పంట ఒక్కసారి వర్షానికి కొట్టుకుపోవడంతో ఆర్థికంగానష్టపోయి నిరాశకు గురయ్యారని తక్షణమే చర్యలు చేపట్టాలని నష్టపోయిన వాటి మీద సర్వేలు చేయించాలని నష్టపోయిన ప్రతి రైతుకి ప్రజలకి కార్మికుడికి ఆర్థిక సహాయం అందించాలని కోరారు.వర్షాల కారణంగా నష్టపోయిన వాటిపై సర్వే చేసి కలెక్టర్ కు సమర్పిస్తామని అన్నారు.
ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్,నరసింహారావు,రాజేష్,వెంకన్న,మల్లేష్,రామస్వామి,రమేష్,గోపి,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు అండగా హోంమంత్రి అనిత ..

అమరావతి **(అఖండ భూమి)**



రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత వరద బాధితులకు అండగా నిలవడవే లక్ష్యంగా నిర్విరామంగా బాధ్యత నెరవేరుస్తున్నారు. వరదల్లో చిక్కుకుని ఆకలితో అలమటిస్తున్న వందలాది మంది ప్రజలకు దగ్గరుండి ఆహారాన్ని పంపిణీ చేసే పనులను నిరంతరం పరిశీలిస్తున్నారు. ఐఏఎస్ అధికారులు సిద్ధార్థ్ జైన్, వీరపాండ్యన్ వంటి అధికారులతో చర్చలు జరుపుతూ వస్తున్న ఆహారం, ప్రజలకు చేరవలసిన ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఆహార పొట్లాలలో నీరు సహా అన్ని ఉండేలా సమకూరుస్తున్నారా లేదా స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. సహచర మంత్రి కొల్లు రవీంద్రతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ ముఖ్యమంత్రి ఇచ్చిన బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తిస్తున్నారు. తినడానికి కూడా సమయం చాలక తన కారులోనే భోజనం చేస్తూ..నిమిషాల్లో పూర్తి చేసి ఎప్పటికప్పుడు వరద ప్రభావిత ప్రాంతాల పరిస్థితులను సమీక్షిస్తున్నారు. ఆకలి బాధ లేకుండా ఒక్క మెతుకూ వృథా కాకుండా ప్రతి ఒక్కరం బాధిత కుటుంబాలకు బాసటగా నిలవాలంటూ ఆటోలలో ఆహారాన్ని పంపుతూ అందరిలో స్ఫూర్తి నింపుతున్నారు.

## దేవి పేటలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు సందర్భంగా మెగా రక్తదాన వైద్య శిబిరం ఏర్పాటు

గొలుగొండ అనకాపల్లి జిల్లా**(అఖండ భూమి)**

అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం పాత కృష్ణా దేవి పేట గ్రామంలో ఈరోజు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా పాత కృష్ణా దేవి పేట ఉప సర్పంచ్ దుంపలపూడి సహదేవుడు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం వలన మరొక ప్రాణాన్ని కాపాడిన వాళ్ళం అవుతామని తెలిపారు ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షులు ఊడి చక్రవర్తి సహాయ కార్యదర్శులు హరినాథ్ అల్లాడ సురేష్ రావడం వలన విశేష స్పందన లభించింది సిహెచ్ నాగ పురం గ్రామం నుండి సుమారుగా తొమ్మిదిమంది అలాగే చుట్టుపక్కల గ్రామాల నుండి 31 మంది రక్తదానం చేయడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు ఊడి చక్రవర్తి మాట్లాడుతూ జనసేన పార్టీ పెట్టిన దగ్గర నుండి ఈ గ్రామంలో జన సైనికుల సైనికులు అందరూ కలిసి చాలా మంచి కార్యక్రమాలు చేయడం జరుగుతుందని తెలిపారు ఈ గ్రామంలో జనసేన సైనికులు ఎక్కువగా ఉన్నందున పక్క గ్రామాలను కలుపుకొని పార్టీని బలోపేతం చేయాలని కోరారు ఈ గ్రామం నుండి సీలింగ్ భూముల గురించి విజయవాడ జనవాణి కార్యక్రమంలో పంచకర్ల రమేష్ బాబుకు తెలియజేయడం జరిగిందని మరొక నాలుగు రోజుల్లో సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు ఈ కార్యక్రమానికి పాతాళ శివ. ఎర్ర ప్రసాదు. ఈర్ని చిన్ని.మేక సత్యనారాయణ లంక సత్యనారాయణ సేనాపతి శంకర్ పోకనాటి నానిబాబు. పందిరి రమణ. గొంతిన వరహాల బాబు. గుడివాడ శివాజీ. అనిశెట్టి గోపి. బొబ్బలి వర్మ.జన సైనికులు. కూటమి సభ్యులు.అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## హెచ్ఎం, డిప్యూటీ వార్డెన్, కమాటీలను సస్పెండ్.

## ఏ టి డబ్ల్యూఓ, ఉపాధ్యాయులపై ఆగ్రహం



### ఆదివారం రాత్రి బంధ వీధి ఆశ్రమం పాఠశాల తనిఖీ చేసిన పి. ఓ.

జి మాడుగుల **(అఖండ భూమి)**

ఆశ్రమ పాఠశాల విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ హెచ్చరించారు. మండలంలోని బంధ వీధి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థులు అదృశమయ్యారని తెలుసుకొని ఆదివారం రాత్రి 10 గంటలకు ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, డిప్యూటీ వార్డెన్ బాధ్యరాహిత్యం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. డిప్యూటీ డైరెక్టర్ ఐ. కొండలరావు, ఏ టి డబ్ల్యూ ఓ తిరుపాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. డిడి, ఏ టి డబ్ల్యూ ఓ ఆశ్రమ పాఠశాలను సక్రమంగా పర్యవేక్షించాలని ఇటువంటి సంఘటనలు పునరావృతం అయితే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.బాలికల అదృశ్యంపై సంబంధం ఉన్న దుంబ్రిగూడ ఎంపీడీవో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ పై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులను పాఠశాలను విడిచి బయటికి ఎందుకు వెళ్లారని ఆరా తీశారు. బంధ వీధి ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె .సుమిత్ర,, డిప్యూటీ వార్డెన్ జానకి, కమాటి పద్మావతులను సస్పెండ్ చేస్తున్నామని చెప్పారు. అదేవిధంగా భారత్ గ్యాస్ కంపెనీలో పని చేస్తున్న చిన్న బాబు, గోపీచంద్ పై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని జిమాడుగుల ఎస్సై ను పి. ఓ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఐ .కొండలరావు, ఏ టి డబ్ల్యూ ఓ తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఎల్ పురం లో దివంగత నేత డా. మాజీ ముఖ్యమంత్రివైయస్ రాజశేఖర్ రెడ్డి కి ఘన నివాళులు

గొలుగొండ అనకాపల్లి జిల్లా**(అఖండ భూమి)**



అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం ఏ ఎల్ పురం మేజర్ పంచాయతీలో దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి కార్యక్రమం గ్రామ పెద్దలు మండల వైయస్సార్సీపి సీనియర్ నాయకులు శ్రీ చిటికెల భాస్కర నాయుడు ఆధ్వర్యంలో, గ్రామ సర్పంచ్ జిల్లా వైయస్సార్సీపి ఎస్సీ సెల్ అధ్యక్షురాలు లోచల సుజాత, ఎంపీటీసీ చింతల బుల్లి ప్రసాద్. సారధ్యంలో ముందుగా గ్రామంలో గల రాజశేఖర్ రెడ్డి భారీ విగ్రహాని కిపూలమాల ఆవిష్కరణ చేసి తధానంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పాలు,పళ్ళు పంచిపెట్టి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మామిడి కృష్ణ, గ్రామ పెద్దలు కుండల పెదబాబులు, వార్డ్ మెంబర్ సుర్ల అవినాష్, వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు చిటికెల.ప్రకాష్,బర్నికల రమణ,చుక్కా శ్రీను, తామర పెళ్లి శివ, మజ్జి.సత్యనారాయణ, కర్రి.ప్రకాష్ రావు, మొదలగు కార్యకర్తలు ముఖ్య నాయకులు వైయస్సార్సీపి అభిమానులు పాల్గొన్నారు.

## పాత కృష్ణా దేవి పేటలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు సందర్భంగా మెగా రక్తదాన వైద్య శిబిరం ఏర్పాటు

గొలుగొండ అనకాపల్లి జిల్లా**(అఖండ భూమి)**




అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం పాత కృష్ణా దేవి పేట గ్రామంలో ఈరోజు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా పాత కృష్ణా దేవి పేట ఉప సర్పంచ్ దుంపలపూడి సహదేవుడు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం వలన మరొక ప్రాణాన్ని కాపాడిన వాళ్ళం అవుతామని తెలిపారు ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షులు ఊడి చక్రవర్తి సహాయ కార్యదర్శులు హరినాథ్ అల్లాడ సురేష్ రావడం వలన విశేష స్పందన లభించింది సిహెచ్ నాగ పురం గ్రామం నుండి సుమారుగా తొమ్మిదిమంది అలాగే చుట్టుపక్కల గ్రామాల నుండి 31 మంది రక్తదానం చేయడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు ఊడి చక్రవర్తి మాట్లాడుతూ జనసేన పార్టీ పెట్టిన దగ్గర నుండి ఈ గ్రామంలో జన సైనికుల సైనికులు అందరూ కలిసి చాలా మంచి కార్యక్రమాలు చేయడం జరుగుతుందని తెలిపారు ఈ గ్రామంలో జనసేన సైనికులు ఎక్కువగా ఉన్నందున పక్క గ్రామాలను కలుపుకొని పార్టీని బలోపేతం చేయాలని కోరారు ఈ గ్రామం నుండి సీలింగ్ భూముల గురించి విజయవాడ జనవాణి కార్యక్రమంలో పంచకర్ల రమేష్ బాబుకు తెలియజేయడం జరిగిందని మరొక నాలుగు రోజుల్లో సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు ఈ కార్యక్రమానికి పాతాళ శివ. ఎర్ర ప్రసాదు. ఈర్ని చిన్ని.మేక సత్యనారాయణ లంక సత్యనారాయణ సేనాపతి శంకర్ పోకనాటి నానిబాబు. పందిరి రమణ. గొంతిన వరహాల బాబు. గుడివాడ శివాజీ. అనిశెట్టి గోపి. బొబ్బలి వర్మ.జన సైనికులు. కూటమి సభ్యులు.అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఎస్పీ పి.సోమశేఖర్ వారి పదవీ విరమణ ఆత్మీయ సన్మాన సభలో పాల్గొన్న డాక్టర్ చల్లా.

ఆలమూరు**(అఖండ భూమి)**



నాడు ఆలమూరు ఎస్సై గా పనిచేసి ఈనాడు ఎస్పీ గా పదవీ విరమణ చేసిన పిట్టా సోమశేఖర్ పదవీ విరమణ ఆత్మీయ సన్మానసభకు హాజరైన డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు. రాజమండ్రి మంజీరా హెటల్ సమావేశ మందిరంలో ఎస్పీ పిట్టా సోమశేఖర్ వారి పదవీ విరమణ ఆత్మీయ సన్మానసభ అత్యంత ఘనంగా జరిగినది. సుమారు 36 సంవత్సరాలు పోలీసుశాఖలో ఎస్సై నుండి ఎస్పీ గా బాధ్యతలు నిర్వర్తించి, నిజాయితీకి మారు పేరుగా డ్యూటీ చేసి, బాధితులకు అండగా బాధ్యులపై కొరడా ఝుళిపించి, ఏ ఒక్క రాజకీయ నాయకుడి వత్తిడులకు లొంగకుండా చట్టప్రకారం ఫాలో అయ్యిన నిజాయతీ పరుడు ఎస్పీ సోమశేఖర్ అని డాక్టర్ చల్లా అన్నారు. అలాగే సోమశేఖర్ దంపతులకు ముగ్గురు కుమారులని, ముగ్గురికి వివాహం అవ్వడం, వారు స్థిరపడటం, సోమశేఖర్ ఎస్పీ గా పదవీ విరమణ పొందటం ఆ ఏసుప్రభు ఆశీర్వాదం అని డాక్టర్ చల్లా ఎస్పీ సోమశేఖర్ వారి మీద అభిమానంతో సభికుల హర్షధ్వనాల మధ్య తెలియజేసారు. వారు శేష జీవితాన్ని ఆ కరుణామయుడు ఆశీర్వాదంతో ఆనందంగాను, సంతోషంగాను గడపాలని కోరుకుంటున్నానని డాక్టర్ చల్లా ఆకాంక్షించారు. వారి మీద ఉన్న అభిమానంతో దుశ్శాలువా కప్పి, గర్వించదగ్గ టోపి పెట్టి పూలమాలతో ఘనంగా సన్మానించారు. అలాగే ఎస్పీ సోమశేఖర్ వారి తండ్రిని కుటుంబసభ్యులు ఘనంగా సన్మానించి ఆయనకు పాదాభివందనం చేసారు. ఈ సందర్భంగా వారి కుటుంబసభ్యులు ఏర్పాటు చేసిన కేకు సభికులను సంబ్రమాశ్చర్యాలకు గురిచేసింది. కేకు పై(లో)పోలీస్ డ్రెస్,పిస్టల్, బెల్ట్ వచ్చెలా కేక్ డిజైనింగ్ బాగా డెకరేట్ చేసారు. తదుపరి సోమశేఖర్ దంపతులచే ఆ కేక్ ను కట్ చేసారు. ఆత్మీయ సన్మానసభకు వచ్చిన వారందరికి పసందైన విందును ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో సోమశేఖర్ ఆత్మీయ మిత్రులు, డిపార్ట్ మెంట్ అధికారులు, కుటుంబసభ్యులు,శ్రేయోభిలాషులు, డాక్టర్ చల్లా ప్రభాకర్ రావుతో పాటు నామాల ఏసురాజు(సాక్షి రాజు), సూరపురెడ్డి సుబ్బారావు(జ్యోతి సుబ్బారావు), యర్రంశెట్టి ఏసుదాసు(అఖండ భూమి), మార్గాని వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## పాయకరావుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ గా అప్పన్న..

పాయకరావుపేట **(అఖండ భూమి)**



పాయకరావుపేట మండలంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా జి అప్పన్న నియమతులయ్యారు ఇప్పటివరకు పనిచేస్తున్న బి అప్పలరాజు సర్కిల్ ఇన్స్పెక్టర్ చోడవరం బదిలీ అయ్యారు. ఎస్ రాయవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ప్రస్తుతం పని చేస్తూన్నారు గతంలో ఈ నియోజకవర్గంలో నక్కపల్లి ఎస్. ఐ గా ట్రాఫిక్ ఎస్ఐ గా మరియు ఇప్పుడు సిఐ గా బదిలీ అయ్యారు ఆదివారం నాడు బాధ్యతలు స్వీకరించారు

# మెగా రక్తదాన శిబిరం....



ఎస్ రాయవరం **(అఖండ భూమి)**



అడ్డురోడ్డు తిమ్మాపురం లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు ఈ శిబిరంలో పాల్గొన్న జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్, జనసేన నాయకులు తోట నగేష్ , రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ , సేనాపతి బాబురావు మాస్టారు రక్తదానం చేసి గ్రామాలలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. కూటమి నాయకులు. పాల్గొన్నారు

## ఆలమూరు మండలంలో ఊరు వాడ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు.

### కేక్ కట్ చేసి మొక్కలు నాటిన జనసైనికులు,టిడిపి నాయకులు.

ఆలమూరు **(అఖండ భూమి)**



జనసేన పార్టీ అధినేత రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఆలమూరు మండలంలోని ఊరు వాడ ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం నిరంతరం శ్రమించే నాయకుడిని ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఆయన మరెన్నో జరుపుకోవాలని అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ ను చూడాలన్నది జనసైనికుల ఆకాంక్ష అని వారు అన్నారు.

# బూధ రాళ్ల అంగన్వాడి హెల్పర్ కు జీతం ఇప్పించండి సారూ!

## 11 నెలలోగా జీతం అందని పరిస్థితి

కొయ్యూరు అల్లూరి జిల్లా **(అఖండ భూమి)**



ప్రభుత్వ రంగంలో ఉద్యోగం వచ్చిందని సంబరపడి విధుల్లో చేరిన గిరిజన మహిళలకు జీతం మంజూరు కాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్న సంఘటన కొయ్యూరు మండలంలో చోటు చేసుకుంది.మండలంలో అతి మారుమూల బూదరాళ్ల పంచాయతీ కేంద్రంలో అంగన్వాడి హెల్పర్ గా విధులు నిర్వహిస్తున్న సుమ్మర్ల సరస్వతికు 11 నెలలుగా జీతం మంజూరు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది అక్టోబర్ నెల 2వ తేదీన విధుల్లో జాయిన్ అయినప్పటి నుంచి నేటి వరకు జీతం మంజూరు కాలేదన్నారు. దీంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన దయనీయ పరిస్థితి తమకు ఎదురవుతుందని ఆమె అన్నారు ఈ విషయంపై జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఐటీడీఏ పీవో అభిషేక్ సంబంధితఉన్నతాధికారులు తక్షణమేస్పందించి తమకు రావలసిన 11 నెలల జీతం మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులను కోరారు

# పంట పొలాలు నీట మునగటం దురదృష్టకరం

## డాక్టర్ గ్లోరి యానెట్ సోపాటి

పిట్టలవాని పాలెం **(అఖండ భూమి)**

అకాల వర్షాల వలన పంట పొలాలు నీట మునగటం దురదృష్టకరం డాక్టర్ గ్లోరి యానెట్ సోపాటి అన్నారు పిట్టల వాని పాలెం మండలంలో రైతులతో కలిసి నీట మునిగిన పొలాలను మురుగు కాలువను పరిశీలించారు





ఇంతటి వర్షపాతం ఎప్పుడూ నమోదు కాలేదని వరి నాట్లు వేసిన పొలాలు చూస్తుంటే మనసు కలిసి వేసిందని ఈ విషయం స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అని దీనిపై స్థానిక శాసనసభ్యులు నరేంద్ర వర్మ స్పందిస్తూ నష్ట నివారణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం కోసం అయినది అని డాక్టర్ గ్లోరి యానెట్ సోపాటి తెలియజేశారు

# ఆలమూరు రంగా సెంటర్లో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు.

## -సంబరాల్లో పాల్గొన్న జనసేన పార్టీ కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్.

ఆలమూరు **(అఖండ భూమి)**

మండల కేంద్రమైన ఆలమూరులో రంగా విగ్రహం వద్ద రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక యువ నాయకులు చల్లా సుధీర్, ఎలుగుబంటి శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో జరిగిన పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలలో జనసేన పార్టీ కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ పాల్గొన్నారు. ముందుగా స్థానిక వినాయక ఆలయం వద్ద డోలు సన్నాయితో బండారుకి స్వాగతం పలకగా ఆయన స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బండారు శ్రీనివాస్ కు దేవుడి చిత్రపటాన్ని బహుకరించారు. అనంతరం వంగవీటి మోహన్ రంగారావు చిత్రపటానికి బండారు శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. రంగా విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన జనసేన పార్టీ స్థూపాన్ని ఆవిష్కరించి పార్టీ జెండాను ఎగురవేశారు. తదుపరి యువనేత చల్లా సుధీర్ ఏర్పాటు చేసిన నూతన వస్త్రాలను 30 మంది రైతులకు అందజేసి వారిని ఘనంగా సన్మానించారు. అలాగే చల్లా సుధీర్ ఆలమూరు పంచాయతీ పారిశుధ్య కార్మికులందరికి నూతన వస్త్రాలను బహుకరించారు. డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేకును బండారు కట్ చేసి సంబరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పవర్ స్టార్ జన్మదిన వేడుక సందర్భంగా భారీ స్థాయిలో బాణసంచా కాల్చి తమ నాయకుడిపై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. అలాగే యువనేత చల్లా సుధీర్ బండారు శ్రీనివాస్ కి పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు చల్లా సుధీర్, ఎలుగుబంటి



శ్రీనివాస్, ఎలుగుబంటి వెంకన్న, వంటిపల్లి పాపారావు, సూరపురెడ్డి సత్య, సలాది జయప్రకాష్ నారాయణ, కొత్తపల్లి నగేష్, వంటిపల్లి సతీష్, రామానుజుల శేషగిరిరావు, చీపురుపల్లి గణేష్, కడియాల శ్రీను, చోడిశెట్టి ఏసుదాస్, చోడిశెట్టి మణికుమార్, ఎలుగుబంటి వీరభద్ర, ఎలుగుబంటి శ్రీను, నారిపిరెడ్డి అప్పారావు, మేడిద అచ్చిబాబు, వెంపల శంకర్, అద్దరి గణేష్, జిన్నా భాస్కరరావు, గరగ గోవిందు, నారిపిరెడ్డి వెంకటేశ్వరరావు, గణేష్, శివ, అధికసంఖ్యలో పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

# నీట మునిగిన వ్యవసాయ పొలాలను పరిశీలిన

### మంత్రి గొట్టిపాటి రవికుమార్

### బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ , ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్

బాపట్ల క్రైమ్ బ్యూరో **(అఖండ భూమి)**

బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండలంలోని ఖాజీపాలెం నుండి అలకాపురం అల్లూరు వరకు భారీ వర్షాల కారణంగా నీట మునిగిన పంట పొలాలను విద్యుత్ శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ ముంపుకు గురైన వ్యవసాయ పొలాలను పరిశీలించగా అకాల వర్షానికి జరిగిన నష్టాన్ని మంత్రి గొట్టి పాటి రవికి అలకాపురం గ్రామ సర్పంచ్ మంతెన గంగరాజు వివరించారు రైతులందరినీ ప్రభుత్వం ద్వారా ఆదుకొని నష్టపరిహారాన్ని అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు సలగల రాజశేఖర బాబు మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధన్ రెడ్డి బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు పిట్టవానిపాలెం మండలం తెలుగు దేశం పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి పిట్టవానిపాలెం మండలం తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు అఫ్జల్ అధికారులు నియోజకవర్గ నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.





# దబ్బిరాజుపేటలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

## విజయవంతంగా రక్తదాన శిబిరం

వేపాడ **(అఖండ భూమి)**

మండలంలోని దబ్బిరాజుపేట గ్రామంలో మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శానాపతి వెంకటేష్, జనసైనికుల సారథ్యంలో రాష్ట్ర డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే తలసేమియా పిల్లల కోసం జనసైనికులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 20మంది జనసేన, టీడీపీ యువత రక్తదానం చేశారు. అలాగే 16వేల వ్యయంతో గ్రామంలో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ ను కూడా జనసైనికులు ప్రారంభించారు. అలాగే గ్రామానికి చెందిన వైకే నాయుడు, ఏడువాక తాత బాబులు ఆర్వో ప్లాంట్ ఏర్పాటుకు 8వేల రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అధ్యక్షుడు సుంకర అప్పారావు, మండల నాయకులు , గ్రామ పెద్దలు, టీడీపీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



# పేదల గుండె చప్పుడు. దివంగత సిఎం డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి.

## గుమ్మిలేరు గ్రామ సర్పంచ్ గుణ్ణం రాంబాబు.

ఆలమూరు**(అఖండ భూమి)**



దేశంలోని అనేక రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేద ప్రజల గుండె చప్పుడని ఆలమూరు మండలంలోని గుమ్మిలేరు గ్రామ సర్పంచ్ గుణ్ణం రాంబాబు అన్నారు. సోమవారం వైఎస్సార్ 15వ వర్ధంతి సందర్భంగా ఆలమూరు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో వైఎస్సార్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు డాక్టర్ వైఎస్సార్ రాష్ట్ర ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని అన్నారు. ఆరోగ్యశ్రీ, 108, ఫీజురీయింబర్స్‌మెంట్, రైతులకు ఏకకాలంలో రుణమాఫీ, ఉచిత కరెంట్, ఒక్క రూపాయికే కిలో బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, పేదలకు భూ పంపిణీ, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, సాగునీటి ప్రాజెక్టులు, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో పాటు ఐటీ రంగాన్ని తీసుకొచ్చి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారని, ఇలా అనేక సంక్షేమ పథకాలకు ప్రాణం పోసిన మహనీయుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్సార్ అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు వైయస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకుంటుంది- శంకర రెడ్డి కిషోర్ రెడ్డి

పిట్టల వాని పాలెం **(అఖండ భూమి)**

నష్టపోయిన రైతులను కూటమి ప్రభుత్వం అందుకుంటుంది అని తెలుగుదేశం పార్టీ నాయకులు మోదుగుల శంకర రెడ్డి కలకోట కిషోర్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురిసిన కుండపోత వర్షాలకు భవనంవారిపాలెం కోమలి గ్రామాలు మధ్యలో గల పంట పొలాలు పూర్తిగా నీటి మునిగిపోయాయని శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ ఆదేశాను సారంగ రైతులతో కలసి యజాలి డ్రెయిన్ మురుగు తూములు వద్ద వరద నీటి పారుదల చర్యలు చేపట్టామని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మోదుగుల శంకర రెడ్డి కలకోట కిషోర్ రెడ్డి చిరసాని శ్రీనివాస రెడ్డి తమ్మ సుబ్బారెడ్డి మానుకొండ శివరామ శేషిరెడ్డి భరతా రెడ్డి దొంతిరెడ్డి రామకృష్ణ రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు



# డా:వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి15వ వర్ధంతి వేడుకలు

## పిట్టల వాని పాలెం మండలంలో

పిట్టల వాని పాలెం **(అఖండ భూమి)**

మరపురాని మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ డా:వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి15వ వర్ధంతి సందర్భంగా గాదె యువసేన ఆధ్వర్యంలో పిట్టలవానిపాలెం మండల కేంద్రంలోని వైయస్ఆర్ ఐలాండ్ సర్కిల్ నందు గల కాంస్య విగ్రహమునకు పూలతో అభిషేకించి ఘన నివాళులు అర్పించి తదనంతరం మండల పరిషత్ కార్యాలయం పరిశవారిపాలెం డేగలవారిపాలెంలో ఉన్న వైయస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఆ మహానేత చేసిన సేవలను స్మరించుకుని ఘన నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో డేగల రవి రెడ్డి మారుబోయిన శ్రీనివాసరెడ్డి అలవల అశోక్ రెడ్డి మారుబోయిన వెంకటేశ్వర రెడ్డి కుంచల కిరణ్ కుమార్ రెడ్డి పులి నాగేశ్వరరావుదోమ శ్రీనివాస్ రెడ్డి గోవతోటి అజయ్ పులి సాయి శ్రీధర్ రెడ్డి గాదె యువసేన కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు



# కస్తూరి భాయ్ హాస్టల్ సందర్శించిన తాసిల్దార్.....

ఎస్ రాయవరం **(అఖండ భూమి)**

మండలంలో తిమ్మాపురం లో ఉన్న కస్తూరి బాయ్ హాస్టల్ సందర్శించిన తాసిల్దార్ విజయ్ కుమార్. ఆహారం పరిశుభ్రతల ను పరిశీలించి తదుపరి పిల్లలతో మాట్లాడి వాళ్ళ సమస్యలు అడిగి తెలుసుకున్నారు వైరల్ జ్వరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని మరిగించిన నీటిని తాగలి అనీ ఆయన అన్నారు మరియు చికెన్ సెంటర్ లను పరిశుభ్రత పాటించాలని నిల్వ ఉంచిన దానిని అమ్మ రాదని యాజమానికి హెచ్చరించారు. పళ్ళు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లోను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు వీఆర్వో నూకరాజు గోపి హాస్టల్ సిబ్బంది. పాల్గొన్నారు






# టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పరామర్శలు

పుల్లలచెరువు **(అఖండ భూమి)**
మండల ఎస్ సి సెల్ నాయకులు కోట డేవిడ్ గారిని యర్రగొండపాలెం పట్టణంలోని వారి స్వగృహంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ



ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు గారు ఆయనను పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని ప్రజా సేవలో భాగస్వామి కావాలని ఆకాంక్షించారు. ఎరిక్షన్ బాబు గారితో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు...

# రాజశేఖరరెడ్డి 15వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

యర్రగొండపాలెం**(అఖండ భూమి)**
యర్రగొండపాలెం పట్టణంలో సోమవారం స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 15వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానికంగా గల వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైసీపీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళు





లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ, ఉచిత విద్యుత్, జలయజ్ఞం, ఉచిత విద్య, ఫీజు రియంబర్స్మెంట్ ఇలా ఎన్నో పథకాలతో బడిఈడు పిల్లల నుంచి పండు ముసలివారి వరకు సంక్షేమ సారధిగా పేదల ఎదుగుదలకు బాటలు వేసిన మహానీయుడు ఆ దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి అని ఆయన భౌతికంగా మనకు దూరంగా ఉన్నా ఆయన పథకాల ద్వారా లబ్దిపొందిన ప్రతి ఒక్కరి చిరునవ్వులో కలకాల నిలిచి ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఒంగోలు మూర్తిరెడ్డి, ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, జడ్పిటిసి చేదూరి విజయ భాస్కర్, సర్పంచ్ రామావత్ అరుణాబాయి, వైసీపీ మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్ రెడ్డి, జిల్లా కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్ బాషా, నాయకులు నర్రెడ్డి వెంకటరెడ్డి, రాములు నాయక్, రాంబాబు, చెన్నకేశవులు, శ్రీను, కరుణాకర్, వెంకటేశ్వరరెడ్డి, సింగా ప్రసాద్, గురిజేపల్లి వలి, మేడగం వెంకటరెడ్డి, కోటి, తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కారాలు చూపాలి : జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

అమలాపురం **(అఖండ భూమి)**
ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్య క్రమం ద్వారా అర్జీదారు లు సంతృప్తి చెందేలా సమస్య లకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం అమలాపురం కలెక్టరేట్లోని గోదావరి భవన్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం-పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వ హించారు. జిల్లా కలెక్టర్ ఆర్





మహేష్ కుమార్.జాయింట్ కలెక్టర్ టి నిషాంతి ,పిడి ఐసీడీఎస్ ఝాన్సీ రాణి, సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఏ మధుసూదన్ రావు తో కలిసి పిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అందిన అర్జీలను ప్రాధాన్యతగా ఎప్పటికప్పుడూ బాధ్యతాయుతంగా నూరు శాతం పరిష్కరించాలన్నారు. జిల్లావ్యాప్తంగా మండల,డివిజ న్ స్థాయిలలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కూడా చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను పరిష్కరించాలని పేర్కొన్నారు. వచ్చిన అర్జీలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలిం చి సమస్యపై అవగాహన కలిగించుకొని పరిష్కరించేందు కు క్షేత్రస్థాయిలో పారదర్శకంగా విచారణ చేయాలన్నారు.నిర్ణీత గడువులోగా అర్జీదారుడు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో 182 పిర్యాదులు అందాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సచివాలయ నోడల్ అధికారి భీమేశ్వర్ ,డి ఆర్ డి ఏ పి డి డాక్టర్ శివ శంకర ప్రసాద్, డ్వామా పీడీ మధుసూధన్ డి. యం హెచ్ ఓ, దుర్గారావు దొర, డీఈఓ కమల కుమారి ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# "హెచ్.ఐ.వి .పట్ల అవగాహన "

ఎస్ రాయవరం/ఎలమంచిలి **(అఖండ భూమి)**
మండలంలో రాయవరం మండలం సోమదేవపల్లి, ఎలమంచిలి మండలం పురుషోత్తపురంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాలు మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్




ఆధ్వర్యంలో సోమవారం నాడుమీకు తెలుసా " కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో లింక్ వర్క్ ర్ స్కీమ్ డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ ఎస్. గోవిందరావు మాట్లాడుతూ హెచ్.ఐ.వి.మరియు లైంగికంగా సంక్రమించే అంటువ్యాధుల గురించి సమాచారాన్ని అందించేందుకు,ప్రజల్లో అవగాహన పెంపొందించెందుకు 2 నెలల పాటు నాకో నేత్రత్వం లో"మీకు తెలుసా"
జిల్లా స్థాయిఇంటెన్సిఫైడ్ ఐ ఇ సి క్యాంపెయిన్ కార్యక్రమాన్నీ దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతోంది. జిల్లా స్థాయి కార్యక్రమంలో భాగంగా .జనాభా లో హెచ్ ఐవి మరియు సుఖవ్యాధులు(ఎస్టీ .ఐ.ల గురించి పరిజ్ఞానం, అవగాహన మరియు హెచ్.ఐ.వి. ఉన్నవారి పట్ల వివక్ష తగ్గించేందుకు, ప్రజల్లో అవగాహన
కలిగించి తద్వారా ఎక్కువ మంది హెచ్. ఐ.వి .పరీక్షలు చేసుకునేందుకు ముందుకొచ్చేలా నేకో
ఆదేశాలకనుగుణంగా
, హెచ్ఐవి మరియు ఎయిడ్స్ (ప్రివెన్షన్ కంట్రోల్) యాక్టు -2017 గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమం గ్రామాల లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో యం .యల్.హస్ పి మరియు ఏ ఎన్. ఎం మరియు ఆశ వర్కర్స్ గ్రామస్తులు యూత్ , జోనల్ సూపర్ వైసర్ రామణ లింక్ వర్కర్స్ యం .భవాని వై. అప్పలనరస. మెదలగు వారు పాల్గొనడం జరిగింది.

# నూతనంగా ఏర్పాటు చేయబోయే మార్కాపురం జిల్లాకు వేగినాటి కోటయ్య పేరును పెట్టేందుకు కృషి

యర్రగొండపాలెం**(అఖండ భూమి)**
నూతనంగా ఏర్పాటు చేయబోయే మార్కాపురం జిల్లాకు వేగినాటి కోటయ్య పేరును పెట్టేందుకు కృషి చేస్తానని టిడిపి నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. సోమవారం యర్రగొండపాలెం పట్టణంలోని పంచాయితీ కార్యాలయ ఆవరణలో స్వర్గీయ వేగినాటి కోటయ్య 34వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ వేగినాటి కోటయ్య యర్రగొండపాలెం సమితి అధ్యక్షులుగా పని చేశారని తెలిపారు. దర్శి ఎమ్మెల్యేగా పోటీ, చేశారని గుర్తు చేశారు. కనిగిరి, గిద్దలూరులలో సైతం ఆయనకు బందువర్గం, సహచరులు ఉన్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తొందర్లోనే ఏర్పాటు చేయబోతున్న మార్కాపురం జిల్లాకు వేగినాటి. కోటయ్య పేరు పెట్టేలా కృషి చేస్తానన్నారు. ఆయన సేవలు మరువలేనివన్నారు. వెనుకబడిన ఈ ప్రాంతాన్ని అభివృద్ధి







చేసేందుకు, ఆహర్నిశలు కృషి చేశారని పేర్కొన్నారు. ఆయన కృషి ఫలితంగానే ఈ ప్రాంత అభివృద్ధి జరిగిందన్నారు. మూడుసార్లు సమితి ప్రెసిడెంట్గా పని చేశారని చెప్పారు. ఎమ్మెల్యేగా గెలవాలని కోరిక ఉండేదన్నారు. అయితే, కొద్ది ఓట్ల తేడాతోనే ఆయన దర్శి నియోజకవర్గం నుండి ఓడిపోయినట్లు వివరించారు. జిల్లా పరిషత్ చైర్మన్ కావాలనే కోరిక నెరవేరలేదని తెలిపారు. ఆయన మరో 30 ఏళ్ళ పాటు బ్రతికుంటే ఈ ప్రాంతం మరెంతో అభివృద్ధి సాధించేదని పేర్కొన్నారు. ఆయన లేని లోటు ఈ ప్రాంతానికి తీరనిదన్నారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటానని చెప్పారు. ముందుగా స్వర్గీయ వేగినాటి కోటయ్య విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో మొక్కలు నాటారు. రోగులకు దుస్తులు, పాలు, పండ్లు పంపిణీ చేశారు. అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన కుమారుడు వేగినాటి శ్రీనివాస్, టిడిపి మండల కన్వీనర్ చేకూరి సుబ్బారావు, టిడిపి నాయకులు శనగా నారాయణరెడ్డి, మాటు, రవణము, మంత్రూ నాయకి, కోటయ్య, రెంటపల్లి సుబ్బారెడ్డి, పాలడుగు వెంకట కోటయ్య కామేపల్లి వెంకటేశ్వరు, కొత్తమాసు సుబ్రమణ్యం,"షేక్ మస్తాన్ వలి, చేదురి కిషోర్, బిజెపి నియోజకవర్గ ఇంచార్జి నాగేశ్వరరావు. మాదాల సూర్యనారాయణ, జనసేన మండల కన్వీపర్ ఆకుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి ప్రీ స్కూల్

(అనకాపల్లి జిల్లా), నర్సీపట్నం, **(అఖండ భూమి)**
స్థానికంగా నర్సీపట్నంలో మూడో వార్డు నందు రెల్లి, ఎస్సీ అంగన్వాడి లు ఒకే భవనం నందు నిర్వహించబడటం కొనసాగుతోంది. అయితే ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు అమలుపరుస్తున్న పంపిణీ చేసే వివరాలను అంగన్వాడీ టీచర్లు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా పిల్లలకు ఇచ్చే ఆహార విషయంగా ఉదయం ఉడకబెట్టిన గుడ్లు పాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే ప్రతి గర్భిణీలకు బాలింతలకు పప్పు, నూనె, ఐదు లీటర్ల పాలు, గర్భిణీలు ఒక్కొక్క ఇంటికి 25




గుడ్లు అందజేస్తామన్నట్లుగా తెలియజేశారు. అలాగే మూడు సంవత్సరాల లోపు పిల్లలకి రెండు కేజీ 500 గ్రాముల బాలామృతం ఇస్తామన్నట్లుగా తెలిపారు. వీటన్నింటికీ తోడు ముఖ్యంగా గర్భిణీలకు తగు సూచనలు జాగ్రత్తలు చెప్పడం జరుగుతుందన్నారు. ఈ విధంగా తల్లి బిడ్డకు సంబంధించిన సూచనలు వంటివి చేస్తుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రెల్లి ఎస్సి అంగన్వాడి కేంద్రంలటీచర్లు ఆర్. రాజులమ్మ, ఎం. గారు మల్లీశ్వరి, ఆయాలు పి. లోవ లక్ష్మి, ఎం. గౌరి తల్లి, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

# అమలాపురంలో వైయస్సార్ వర్ధంతి.

## ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి విశ్వరూప్..



అమలాపురం **(అఖండ భూమి)**
అమలాపురం హైస్కూల్ లో మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమం సోమవారం ఆయన అభిమానులు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి
పినిపే విశ్వరూప్ మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి పేదల పెన్నిధిగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీబొమ్మి ఇజ్రాయిల్. మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి,వైసిపి పార్టీ రాష్ట్ర కార్య దర్శి చెల్లుబోయిన శ్రీనివాస రావు, వైసిపి పార్టీ పట్టణ అధ్యక్షుడు సంసాని బుల్లి నాని,మున్సిపల్ కౌన్సిలర్లు రుద్రరాజు నాని రాజు,మట్టపర్తి నాగేంద్ర,గొవ్వాల రాజేష్,
చిట్టూరి పెదబాబు,చిత్రపు రామకృష్ణ, కుడిపూడి భరత భూషణ్, కొల్లాటి దుర్గాబాయి, కట్టోజు సన్నయ్య దాసు, నాగారపు వెంకటేశ్వరరావు, ఒంటెద్దు వెంకన్న నాయుడు, కుడుపూడి త్రినాధరావు, కుడుపూడి బాబు, నాగాబత్తుల కొండ,బొంతు గోవిందశెట్టి, కొనుకు గౌతమి, అల్లవరం, ఉప్పలగుప్తం, అమలాపురం మండలం అమలాపురంపట్టణ వైసీపీ మండలాలకు చెందిన కార్య కర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ పుట్టినరోజు ఘనంగా... అమలాపురం గవర్నమెంట్ హాస్పిటల్ లో... డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం...

అమలాపురం **(అఖండ భూమి)**
జనసేన పార్టీ అధినేత,ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా అమలాపురం జనసేన నాయకులు పలు సేవాకార్యక్రమాలు చేప ట్టారు దానిలో భాగంగా మూడవ



రోజు సోమవారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సంయుక్త కార్యదర్శి చిక్కం భీముడు ఆధ్వర్యంలో అమలా పురం ఏరియా హాస్పిటల్ లో డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథి గా టిడిపి రాష్ట్ర కార్య నిర్వహక కార్య దర్శిమెట్లరమణబాబు శిబిరాన్ని ప్రారంభించారు.
ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ తూర్పుగోదా వరి జిల్లా కార్య దర్శి చిక్కాల సతీష్, తూము రమేష్, గండి స్వామి, పిండి రాజా, సూధా చిన్న, దూలం బుజ్జి, కుంపట్ల రమేష్, అకొండి నారాయణ మూర్తి,ఆశెట్టి ఆదిబాబు,అర్ల పల్లి దుర్గ, గుండుమోగుల బాలరాజు, నిమ్మన అఖిల్,గుర్రం మహేష్, అల్లాడి సోంబాబు,నల్లాస్వామి, దున్నాల దుర్గ,జంగా అబ్బాయి వెంకన్న, బొర్రా ఈశ్వరరావు, నల్లమల్లి, వలవల శివరావు నాయకులు కార్యకర్తలుహాఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు

## కేక్ కట్ చేసి... మొక్కలు నాటిన కార్యక్రమం

(అనకాపల్లి జిల్లా), నర్సీపట్నం **(అఖండ భూమి)**
జనసేన పార్టీ అధినేత-రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి పుట్టినరోజు వేడుకలు నర్సీపట్నం పట్టణంలో యువకులు, అభిమానులు, మహిళలు సైతం నర్సీపట్నం పలు వీధి వీధుల్లో ఘనంగా వేడుకలుగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ వేడుకల్లో భాగంగా నర్సీపట్నంలో ఇంటర్, మరియు డిగ్రీ



మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను సంతోషపరంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మొదటగా కేక్ కట్ చేయడం జరిగింది. అనంతరం పర్యావరణ పరిరక్షణ కొరకై భాగంగా విద్యార్థులు అంతా మొక్కలు నాటిన కార్యక్రమం జరుపమన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.
మరికొన్నిచోట్ల నర్సీపట్నంలో ప్రతి వీధుల్లో పవన్ కళ్యాణ్ చిత్రపటం ముందు కేక్ కట్ చేసి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు అభివృద్ధి బాటగా పవన్ కళ్యాణ్ అడుగులేస్తున్న ఆశయాల పట్ల అవి స్ఫూర్తి కలిగించేలా ఉంటున్నాయని ఉండడం పట్ల సంతోషంగా ఉందని పలువురు తెలియజేశారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నాం అన్నట్లుగా అందరూ తెలియజేయడం జరిగింది.

# రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అత్యంత వైభవంగా పుట్టినరోజు వేడుకలు...






### పలు పలు సేవా కార్యక్రమాల నిర్వహణగా జనసేన నాయకులు, పార్టీ శ్రేణులు...

(అనకాపల్లి జిల్లా), నర్సీపట్నం **(అఖండ భూమి)**

నర్సీపట్నం నియోజకవర్గం జనసేన పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి జన్మదినం సందర్భంగా పుట్టినరోజు వేడుకలను నర్సీపట్నం నందు పలు పలు సేవా కార్యక్రమాలతో వైభవంగా నిర్వహణలు గావించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటగా ఉదయం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో రోగులకు మరియు బాధితులకు పళ్ళు, రొట్టి, పాలు వంటివి పంచడం జరిగిందన్నారు. అనంతరం చక్ర వారి పెట్రోల్ బంకు వద్ద కేక్ కట్ చేసిన కార్యక్రమం నాయకులు, అభిమానులు, కార్యకర్తలు సమక్షంలో నిర్వహణ జరిగిందన్నారు. అలాగే గవర్నమెంట్ ఇంటర్మీడియట్ కాలేజీలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా బాగా పెరిగి ఉన్న మొక్కలను తొలగించడం వంటి కార్యక్రమం చేసామన్నారు. తర్వాత స్థానిక పెద్ద బొడ్డేపల్లి పాఠశాల లో పిల్లలకి పుస్తకాలు, పెన్నులు, బిస్కెట్లు, పెన్సిల్లు అందజేయడం వంటివి పంపిణీ కార్యక్రమంగా జరిపినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి సూర్య చంద్ర గారు, టౌన్ ప్రెసిడెంట్ అద్దేపల్లి గణేష్, టౌన్ జనరల్ సెక్రటరీ మారిశెట్టి రాజా, అల్లు నరేష్, గొలుగొండ మండలం ప్రెసిడెంట్ దొరబాబు, నాతవరం ప్రెసిడెంట్ వెంకటరమణ, మురళి, తాతబ్బాయి, శ్రీను, పాత్రుడు ఇంకా పలువురు అభిమానులు కార్యకర్తలు కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు అని తెలియజేశారు.

# నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి

### - సీఐ చిన్నమనాయుడు



ఇచ్చాపురం **(అఖండ భూమి)**

నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెడతామని ఇచ్చాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ చిన్నమనాయుడు పేర్కొన్నారు.సోమవారం నాడు పోలీస్ సర్కిల్ కార్యాలయంలో అయన పాత్రికేయులతో మాట్లాడుతూ... గంజాయి ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా పై కఠినంగా వ్యవహరిస్తామని,అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వినాయక చవితి మండపాల ఏర్పాటుకు సంబంధించి ముందస్తు అనుమతులు తీసుకోవాలని సూచించారు. పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేసేందుకు ప్రత్యేక కార్యచరణ చేపడుతామని తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ ఎస్ఐ చిన్నమనాయుడు కూడా పాల్గొన్నారు.

# గొలుగొండ నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై రామారావుకు అభినందనలు తెలిపిన ఎయిమ్ నాయకులు

గొలుగొండ అనకాపల్లి జిల్లా **(అఖండ భూమి)**



అనకాపల్లి జిల్లా గొలుగొండ ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన పి రామారావును మండల అంబేద్కర్ ఇండియన్ మిషన్ (ఎయిమ్) నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మండలంలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఎస్సై రామారావుని కోరారు ఈ కార్యక్రమంలో ఎయిమ్ రాష్ట్ర పొల్యూట్ బ్యూరో సభ్యులు సరమండ వీరబాబుఏయిమ్ మండల అధ్యక్షులు చిట్ల అప్పారావు కార్యదర్శి బోడారపు అప్పారావు ఉపాధ్యక్షులు కుపరాల నర్సింగరావు కోకన్వీనర్ మెలిపాక శివ డివిజన్ మీడియా కన్వీనర్ ఎన్ చిరంజీవి జి అప్పలరాజు బడారపు రమణ పాల్గొన్నారు

# పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

యర్రగొండపాలెం**(అఖండ భూమి)**



పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చునని ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఏ పద్మజ అన్నారు. సోమవారం యర్రగొండపాలెం పట్టణంలోని ఉట్ల స్తంభాల వీధిలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా పద్మజ మాట్లాడుతూ పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకుంటే ఎలాంటి రోగాలు దరి చేరవన్నారు. చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారన్నారు. పిల్లల ఎదుగుదల, శారీరక, మానసిక వికాసం కోసం అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలన్నారు. గర్భిణీలు, బాలింతలకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించారు. అనంతరం యర్రగొండపాలెం పట్టణంలో పౌష్టికాహార మాసోత్సవాల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సంధ్యారాణి, అంగన్వాడి కార్యకర్తలు జి పద్మావతి, ఎస్ రామసుబ్బమ్మ, కె రూత్ మేరీ, ఎం రేణుక, ఆయా వెంకట రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జనసేన పార్టీ అధ్యక్షులు డిప్యూటీ సిఎం శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినవేడుకలు

### జనసేన విధానం పర్యావరణాన్ని పరీక్షించే అభివృద్ధి ప్రస్తావం మొక్కలు నాటదాం పర్యావరణాన్ని పరీక్షించుకుందాం

పత్తికొండ**(అఖండ భూమి)**




జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, డిప్యూటీ సిఎం కొనెదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు సోమవారం పత్తికొండ ఈ సమనాయ బాధ్యుడు సిజి రాజశేఖర్ అన్న గారి ఆధ్వర్యంలో ఘనంగా పత్తికొండలో టౌన్ జనసేత పుట్టినరోజు ఘనంగా పత్తికొండలో నిర్వహించారు. ఉదయం 9 గంటల నుంచి ఆర్ బి గెస్ట్ హౌస్ నుంచి స్టేట్ బ్యాంక్ దగ్గర ఉన్న జనసేన పార్టీ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది 10:30 కు పత్తికొండ జనసేన పార్టీ కార్యాలయంలో కేక్ కటింగ్ చేశారు 11 గంటలకు బ్లడ్ క్యాంపు నిర్వహించబడింది జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది విజయవంతం చేశారు రిపోర్టర్ ఖాదర్

# సీజనల్ వ్యాధులతో ఇబ్బంది పడుతున్న రోగులను పరామర్శించిన

## భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

భద్రాచలం**(అఖండ భూమి)**



భద్రాద్రి జిల్లా భద్రాచలం ఏరియా హాస్పిటల్ నందు సీజనల్ వ్యాధులతో ఇబ్బంది పడుతున్న రోగులను పరామర్శించిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వైద్యులు ఎవరు కూడా సెలవులు తీసుకోకుండా అందుబాటులో ఉంటూ హాస్పిటల్ కి వచ్చిన ప్రతి ఒక్కరికి వైద్యం అందించాలని ఆదేశించారు.హాస్పిటల్ లో ఉన్న ప్రజలతో మాట్లాడి వైద్యులు అందుబాటులో ఉంటారని భరోసా కల్పించారు.నాలుగు రాష్ట్రాల సరిహద్దులో ఉన్న ఏరియా హాస్పిటల్ లో అనేక రకాల అనారోగ్య సమస్యలపై ప్రజలు వస్తా ఉంటారని వారికి వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహించవద్దని వైద్యులకు సూచించారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ ముదిగొండ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రావు,మండల నాయకులు రత్నం రమాకాంత్,బొంబోతుల రాజీవ్,భోగాల శ్రీనివాస్ రెడ్డి,అరికెల తిరుపతిరావు,నర్రా రాము,భీమవరపు వెంకటరెడ్డి,పుల్లగిరి నాగేంద్ర,రసమళ్ళ రాము, గాడి విజయ్,ఆకుల వెంకట్,మాచినేని భాను తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా

## పవన్ కళ్యాణ్ కోసం మా ప్రాణాలైనా అర్పిస్తాం..

## ఎంపీటీసీ మోటూరి కనకదుర్గ వెంకటేశ్వరరావు....

అమలాపురం **(అఖండ భూమి)**



డిప్యూటీ సీఎం జనసేన అధి నేత పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా అమలా పురం రూరల్ మండలం చిందాడ గురువు ఎంపీటీసీ మోటూరి కనకదుర్గ వెంకటే శ్వరరావు ఆధ్వర్యంలో అయినవిల్లి వినాయక గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా అనేక సేవ సేవా కార్యక్రమాలు నిర్వహిం చారు మోటూరి కనక దుర్గ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తిగా అనేక సేవలు చేసి నిత్యం ప్రజల కోసం జీవించే వ్యక్తి పవన్ కళ్యాణ్ అని పవన్ కళ్యాణ్ ఆశయాలు కోసం మేమంతా సైనికుల్లా పని చేస్తామని తెలియజేశారు.

# నిర్మాణ్ గిరి విద్యార్థులకు విజ్ఞాన యాత్ర

## మంప ఎస్సై లోకేష్ కుమార్

కొయ్యూరు అల్లూరి జిల్లా **(అఖండ భూమి)**




అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్గర్ ఆధ్వర్యంలో ఇండస్ట్రియల్ టూర్ లో భాగంగా నిర్మాణ్ గిరి విద్యార్థుల విజ్ఞాన యాత్రలో పాల్గొనే ఆసక్తి గల యువతీ యువకులు కొయ్యూరు మంప పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని ముంప ఎస్సై లోకేష్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు విశాఖపట్నంలో ఇండస్ట్రియల్ టూర్ లో భాగంగా ఐటిఐ డిప్లమో ఏదైనా డిగ్రీ మరియు ఇంజనీరింగ్ చదివిన విద్యార్థులు మాత్రమే అర్హులని ఆయన అన్నారు ఈ యాత్రకు వచ్చే విద్యార్థులు కొయ్యూరు ఎస్సై రామకృష్ణ 9440 4241, మమత ఎస్సై లోకేష్ కుమార్ 9440 904217 నెంబర్లను సంప్రదించాలని కోరారు ఈ ఇండస్ట్రియల్ టూర్ సెప్టెంబర్ నెల మొదటి వారంలో ఉంటుందని ఎస్ఐ లోకేష్ కుమార్ తెలిపారు

# ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు...

(అనకాపల్లి జిల్లా), నర్సీపట్నం, **(అఖండ భూమి)**



జనసేన పార్టీ అధినేత పార్టీ అధ్యక్షులు రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు నర్సీపట్నంలో నర్సీపట్నం టౌన్ చిరంజీవి ప్రెసిడెంట్స జాజుల రమణబాబు మెగా ఫ్యాన్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సీపట్నం స్థానికంగా గల రాజు బంగారు రాజు సినిమా థియేటర్ నందు థియేటర్ మేనేజర్ సమక్షంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహణ జరిగినట్లుగా తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ఈ సందర్భంగా హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నట్లుగా తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా రూరల్ అధ్యక్షుడు జాజుల రమణబాబు, చిరంజీవి శ్రీను, వాకా సంతోష్, కుంచ మణి కిషోర్, బంగారు నాయుడు, పూడి త్రినాథ్, థియేటర్ సిబ్బంది పలువురు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు అని తెలియపరచడం జరిగింది.

# వైయస్సార్ కు ఘన నివాళులు

ఇచ్చాపురం, **(అఖండ భూమి)**



ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వైసీపీ నేతలు ఘనంగా నివాళులర్పించారు. పట్టణంలోని బస్టాండ్ వద్ద ఉన్న వైయస్సార్ విగ్రహానికి జిల్లా పరిషత్ చైర్పర్సన్ పిరియా విజయ సాయిరాజ్, ఎమ్మెల్సీ నర్తు రామారావు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్పర్సన్ పిరియా విజయ సాయిరాజ్ మాట్లాడుతూ.. పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి తన పరిపాలనలో దేవుడిలా ఆదుకున్నారని అన్నారు. వైయస్సార్ ఆకస్మిక మరణం తెలుగు రాష్ట్రాలకు ఎన్నటికీ తీరని లోటని అన్నారు. మహానేత వైయస్సార్ ఆశయ సాధనకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిరంతరం పాటు పడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.కవిటి మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి నేతలు పాల్గొన్నారు.



# పునరావస కేంద్రాన్ని సందర్శించిన

## - పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



మణుగూరు,(అఖండ భూమి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు లో మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న తరుణంలో వరదలకు గురైన లోతట్టు ప్రాంత ప్రజలను మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పునరావస కేంద్రానికి తరలించారు సోమవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పునరావాస కేంద్రాన్ని సందర్శించి బాధితులతో మాట్లాడి పలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బాధితులకు భోజనాలు సదుపాయం చేస్తామని తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక వర్షపాతం నమోదయిందని బాధితులకు అన్ని సదుపాయాలు చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు,కాంగ్రెస్ పార్టీ మణుగూరు మండల అధ్యక్షుడు పిరినకి నవీన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వరద సహాయక చర్యలపై అధికారులు నిర్లక్ష్యం వీడాలి

మణుగూరు (అఖండ భూమి)





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మేదరబస్తికి చెందిన వరద బాధితులు బండారిగూడెం ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.ప్రధానంగా మున్సిపాలిటీ కమిషనర్ మరియు వారి సిబ్బంది మేదరబస్తికి ఇంతవరకు రాకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని వరదలతో పిల్లాపాపాలతో పడరాని పాట్లు పడుతున్న కమిషనర్ తమ బాధలను పట్టించుకోకపోవడం దారుణమన్నారు.ఇకనైనా ఎమ్మార్వో,మండల అభివృద్ధి అధికారి కలగజేసుకొని తమ మేదర బస్తి ప్రాంతాన్ని పరిశీలించవలసిందిగా తమకు ప్రభుత్వ పరంగా సహాయ సహకారాలు అందించవలసిందిగా మేదరబస్తీ వాసులు జిల్లా పాలన యంత్రాంగాన్ని కోరుతున్నారు.

# డ్రైనేజీ పనులు ప్రారంభించిన

## - ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

భద్రాచలం,(అఖండ భూమి)



భద్రాచలం ఐటిడిఏ రోడ్డు లో డ్రైనేజీ పనులను ప్రారంభించిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక వరద నీరు రోడ్ల పైకి రావడం వల్ల ప్రజలకు ఇబ్బంది పడుతున్నారని,ప్రతి ఒక్కరూ కూడా ఇల్లు కట్టుకునే సమయంలో డ్రైనేజీ కొరకు కొంత స్థలం కేటాయించి మిగతా స్థలంలో ఇల్లు నిర్మించుకోవాలని తెలియజేశారు.లేని పక్షంలో డ్రైనేజీ నిర్మించడానికి స్థలం లేక వర్షపు నీరు రోడ్ల పైకి వస్తుందని దానివల్ల అనేక ఇబ్బందులు,సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రావు, మండల నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, భోగాల శ్రీనివాస్ రెడ్డి, అరికెల తిరుపతిరావు, నర్రా రాము,భీమవరపు వెంకటరెడ్డి,రసమళ్ళ రాము తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలకు ఇబ్బంది పడుతున్న బాధితకుటుంబాలకు భరోసా ఇచ్చిన చైర్ పర్సన్: జక్కుల శ్వేతా శ్రీధర్

బెల్లంపల్లి(అఖండ భూమి)



బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు సోమవారం రోజు కాల్ టెక్స్ లోని ఓవర్ బ్రిడ్జి దగ్గర కురుస్తున్న వర్షాలకు ఇండ్లలోకి వచ్చిన వరద నీటితో ఇబ్బందులు పడుతున్నటువంటి కుటుంబాల ఇండ్ల వద్దకు వెళ్ళడం జరిగింది.అదే విధంగా వరద నీరు క్లియర్ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ జక్కుల శ్వేత శ్రీధర్,రైల్వే ఏ డి ఎన్ కి,రైల్వే సిబ్బంది కి చెప్పడం జరిగింది.అదేవిధంగా వాటర్ ఎక్కడైతే స్టోర్ అవుతాయో అక్కడ జేసీబీ తొ క్లియర్ చేసి వాటర్ క్లియర్ అయ్యే విధంగా చూడాలని మున్సిపల్ కమిషనర్,ఆర్డీవో ఇరిగేషన్ అధికారులు తో మాట్లాడి జాతీకుంట చెరువు నిండి వచ్చే వాటర్ ఓవర్ ఫ్లో కాకుండా సల్యూస్ తూము కట్ట తీపివ్వలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఆర్డీవో,ఎమ్మార్వో,కమిషనర్,ఏ డి ఎన్ సీనియర్ నాయకులు,రైల్వే అధికారులు,మున్సిపల్ అధికారులు,రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొనడం జరిగింది...

# సేవ్ మణుగూరు కోసం నిరాహార దీక్ష

## - తుడుం దెబ్బ రాష్ట్ర నేత అలెం కోటి అంబేద్కర్ సెంటర్ వద్ద 48 గంటల దీక్ష

మణుగూరు (అఖండ భూమి)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం టౌన్ పరిసర ప్రాంతాల్లో శనివారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు గాను మణుగూరు ప్రాంతంలోని వివిధ ఇండ్లు, ఆఫీసులు, పాఠశాలలు,కాలేజీలు ప్రధాన రోడ్లు వెంబడి వ్యాపార సముదాయాలు నీట మునిగాయి.ఈ వరదల వల్ల సుందరయ్య నగర్ లో రాము అనే దివ్యాంగుడు కూడా మరణించాడు.ఈ నీటి ప్రవాహం ప్రధానంగా మణుగూరు పరిసర ప్రాంతాల్లోని చెరువులు, కుంటలు,నాళాలు కబ్జా చేయడం వల్ల ఆకస్మికంగా మణుగూరుకు వరద ముంపు గురి అయిందని దీక్ష చేపట్టిన ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అలెం కోటి తెలిపారు.ప్రభుత్వం వెంటనే మణుగూరు పరిసర ప్రాంతాల్లోని చెరువులు,కుంటలు, నాళాలు కబ్జా చేసిన వారి పై పి.డి యాక్టు నమోదు చేసి అక్రమ కట్టడాలను వెంటనే కూల్చివేయాలని,అదేవిధంగా వరద ముంపులో ఆస్తి నష్టం,ప్రాణ నష్టం కోల్పోయిన కుటుంబాలకు ఆర్థిక సాయం వెంటనే చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ దీక్షకు మద్దతుగా ఆదివాసి పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ వాసం రామకృష్ణ దొర,టిడిపి రాష్ట్ర నాయకులు వట్టం నారాయణ దొర, మేదరమెట్ల నాగేశ్వరరావు,గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా నాయకులు గొగ్గల రామకృష్ణ,కురసం సారయ్య,తుడుం దెబ్బ జిల్లా నాయకులు వర్సా శ్రీనివాస్,పడిగ నారాయణ ఆదివాసి మహిళ సంఘం జిల్లా కార్యదర్శి కుంజ దుర్గ,ఎమ్మార్పీఎస్ నాయకులు భోయిళ్ళ వెంకటేశ్వర్లు,తుడుం దెబ్బ డివిజన్ నాయకులు కొమరం సైదులు,మడకం శ్రీను వివిధ పార్టీలు, సంఘాలు స్వచ్ఛంద సంస్థలు మద్దతు తెలిపారు.

# బెల్ట్ షాపులు,అక్రమ మద్యం రవాణా పై చర్యలు తీసుకోవాలి

- భద్రాచలం,పినపాక నియోజకవర్గంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు
- అధిక ధరలకు మద్యం అమ్మకాలు - సరిహద్దు రాష్ట్రాలకు మద్యం సరఫరా
- గుడి బడి తేడా లేదు - ఫిర్యాదు చేసిన పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు
- ప్రజావాణిలో జిల్లా అడిషనల్ కలెక్టర్ వినతి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (అఖండ భూమి)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారని జాతీయ వినియోగదారుల,మానవ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి చెట్టి జస్వంత్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అడిషనల్ జిల్లా కలెక్టర్ కు మద్యం మాఫియా పై ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భద్రాచలం పినపాక నియోజకవర్గంలోని మద్యం వ్యాపారులు సిండికేట్ గా ఏర్పడి తమ ఇష్టారాజ్యంగా అధిక ధరలకు మద్యం అమ్ముతూ సామాన్య ప్రజల జేబులను గుల్ల చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాచలం నియోజకవర్గంలోని సరిహద్దు రాష్ట్రాలకు తెలంగాణ మద్యం సరఫరా చేస్తూ కోట్లాది రూపాయలను అక్రమ మార్గంలో సంపాదిస్తున్నారని,ప్రతి గ్రామంలో సుమారు పది బెల్ట్ షాపుల వరకు నిర్వహిస్తూ గుడి బడి అనే తేడా లేకుండా ఎక్కడపడితే అక్కడ మద్యం విచ్చలవిడిగా ఏరులై పారిస్తున్నారని ఎక్సైజ్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే జిల్లా అధికారులు స్పందించి బెల్టు షాపులపై అక్రమ మద్యం రవాణా చేసే షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారని ఆయన అన్నారు.

# సింగరేణి లాభాల వాటా 35 శాతం ప్రకటించాలి...

**సింగరేణి కార్మికులకు 2023%-%24 సంవత్సరంలో సాధించిన లాభాల్లో 35 శాతం వాటాను వెంటనే చెల్లించాలి.**

**ఆర్థిక సంవత్సరం ముగిసి రెండు నెలలు కావస్తున్నా ఇప్పటి వరకు లాభాల వాటా ప్రకటించలేదు.**

**కైరగూడ ఓపెన్ కాస్ట్ గని మేనేజర్ జె.రమేష్ కు వినతిపత్రం.**

సింగరేణి (అఖండ భూమి)



తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కేంద్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం రోజు కైరిగూడ ఓపెన్ కాస్ట్ లో లాభాల వాటా 35 శాతం లాభాల వాటా కార్మికులకు ఇవ్వాలని బెల్లంపల్లి ఏరియా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో కైరగూడ ఓపెన్ కాస్ట్ గని మేనేజర్ జె రమేష్ కు మెమొరాండమ్ అందించారు. కార్యక్రమంలో బెల్లంపల్లి ఏరియా కార్యదర్శి మారిన వెంకటేశ్వర్లు, సెంట్రల్ కమిటీ నాయకులు గజ్జెల్లి చంద్రశేఖర్, ఓరం కిరణ్, మొగిలయ్య, మోరే సత్యనారాయణ, బొరిగం శ్రీనివాస్, అజీమ్ రవీందర్, దుంపల బాబు ఇప్ప శంకర్ రాజు కృష్ణంరాజు పాల్గొన్నాట్లు మీడియా సమావేశం లో తెలియజేసారు

# మొన్న రాత్రి కురిసిన వర్షం కు చెరువులు నిండి మత్తడి పై నుండి నీరు పొంగడం జరిగింది

జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేయడం జరిగింది ఇప్పటికీ జరుగుతుంది

ఎలక్ట్రిసిటీ అధికారులు విద్యుత్ సమస్యలు రాకుండా చూస్తున్నారు

వరద, ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి (అఖండ భూమి)



ఇళ్లలోకి, కాలనిలోకి నీరు వచ్చిన దగ్గర మున్సిపల్ అధికారులు మరియు రోడ్స్ %ఁ% బిల్డింగ్ ఇరిగేషన్ అధికారులు మరియు ఫైర్ %ఁ% పోలీస్ అధికారులు సహాయక చర్యలు ముమ్మరం చేశారు
సహాయకచర్యల్లోపాల్గొన్న అధికారులందరికి నా ధన్యవాదాలు
నేడు ఉదయం కామారెడ్డి పట్టణ చెరువు, టెక్రియాల్ చెరువు లింగాపూర్ చెరువు మరియు హౌసింగ్ బోర్డు జీఆర్ కాలనీ పరిధిలోని ముంపు ప్రాంతాలను సందర్శించి పాదచారులతో మరియు కాలని వాసులతో మాట్లాడటం జరిగింది. అలాగే నిన్న రాత్రి 9 - 12 వరకు దేవునిపల్లి కాకతీయకాలనీ టెక్రియల్ పర్లికాపాలన్ రోడ్ చర్చి అశోకనగర్ కేపీఆర్ కాలనీ సైలన్ బాబాకాలనీ టీచర్స్ కాలనీ గాంధీనగర్ బతుకమ్మకుంట అయ్యప్పకాలనీ హరిజనవాడ స్టేషన్ రోడ్ పంచముఖి హనుమాన్ టెంపుల్ పర్యవేక్షించడం జరిగింది
అనంతరం కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోని అన్ని చెరువులు, వాగులు పొంగి పొర్లుతున్నాయని, అవసరం అందుబాటులో ఉండాలని అన్నారు. అవసరం ఉంటే తప్ప బయటకు ఉంటే తప్ప ప్రజలు బయటకి రావద్దని విజ్ఞప్తి చేశారు.

# వరద తగ్గేవరకు భవానిపేట్ - పోతారం గ్రామాల మధ్య కాజ్ వే ము మూసివేయాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు..

కామారెడ్డి జిల్లా ప్రతినిధి(అఖండ భూమి)



సోమవారం జిల్లా కలెక్టర్ పాల్వంచ మండలంలోని భవానిపేట్ - పోతారం గ్రామాల మధ్య కాజ్వే నుండి ప్రవహిస్తున్న నీటి ప్రవాహాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధిక వర్షాల వలన కాజ్వే పై నుండి ప్రమాదకరంగా నీరు పారుతోందని ఎలాంటి ప్రాణనష్టం కలగకుండా నీటి ప్రవాహం తగ్గేవరకు ముందస్తుగా కాజ్ వేకు ఇరువైపులా బారికేడింగ్ చేసి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని తాసిల్దార్ జయంత్ రెడ్డిని ఆదేశించారు.
అంతకుముందు జక్కుల చెరువు అలుగును పరిశీలించి చెరువు నుండి వచ్చే వాటర్ వలన కింది గ్రామానికి ఏమైనా సమస్య తలెత్తుతుందా అని అడిగి ఏదైనా సమస్య వస్తే వెంటనే స్పందించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు.
కలెక్టర్ వెంట కామారెడ్డి ఆర్డీవో రంగనాథరావు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రెడ్డి, డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీనివాస్, ఎంపీడీవో గోపి బాబు, పోలీసు అధికారులు తదితరులు ఉన్నారు.

# గత రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల దృశ్య ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి



బెల్లంపల్లి (అఖండ భూమి)
అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో విస్తారంగా భారీ వర్షాలు నేపథ్యంలో బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గడ్డం వినోద్ వెంకటస్వామి సూచించారు.
మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు ఉన్నందున అత్యవసరమైతే తప్ప బయటికి రావొద్దు అని ఆయన తెలిపారు. గ్రామాలలో పాత ఇండ్లు, గుడిసెలు,శిథిలావస్థలో ఉండే నివాసలలో ఉండే ప్రజలు మరింతగా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సురక్షిత ప్రాంతాలకు వెళ్ళాలని,వాగుల వంకలు పొంగే అవకాశం ఉన్నందున ఆయా ప్రాంతాలలో అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పోలీసులు,రెవెన్యూ,ఇరిగేషన్ శాఖ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.ముఖ్యంగా రైతులు వ్యవసాయ క్షేత్రంలో పనులకు వెళ్ళినప్పుడు విష సర్పాలతో జాగ్రత్త వుండాలని,కాలనీలలో కరెంటు స్తంభాలను తాకవద్దు గడ్డం వినోద్ వెంకటస్వామి తెలిపారు...

# జాబ్ మేళాను యువతను సద్వినియోగం చేసుకోవాలి



కర్నూలు, సెప్టెంబరు, 02 **(అఖండ భూమి) :** జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకొని వారికి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమం అనంతరం నైపుణ్యం అభివృద్ధి మరియు శిక్షణ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న ఉద్యోగ మేళా పోస్టర్లను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నైపుణ్య అభివృద్ధి మరియు శిక్షణ శాఖ వారి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాలో భాగంగా వివిధ రకాలైన 10 ప్రైవేటు కంపెనీలలో ఉన్న 625 ఖాళీలను భర్తీ నిమిత్తం కర్నూలు నగరంలోని బిర్లా గేట్, బి.క్యాంపు పోస్టాఫీసు వద్ద ఉన్న నాక్ సెంటర్ లో ఇందులోని 5 వివిధ రకాల ప్రైవేటు కంపెనీలలో ఉన్న 350 ఖాళీలను భర్తీ కొరకు సెప్టెంబరు 3వ తేదిన జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుంది, అదే విధంగా మరో 5 వివిధ రకాల ప్రైవేటు కంపెనీలలో ఉన్న 275 ఖాళీలను భర్తీ కొరకు ఆలూరు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కూడా సెప్టెంబరు 3వ తేదీన ఉ.9:గం.ల నుండి సా.5గం.ల వరకు జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. సదరు జాబ్ మేళా లో పాల్గొనాలనుకునే యువతీ, యువకులు 18 సం.ల నుండి 35 సం.ల లోపు ఉండడంతో పాటు పదవ తరగతి నుండి డిగ్రీ, బిటెక్, పిజి చదివిన వారు జాబ్ మేళాలో పాల్గొని ఉపాధి పొందే అవకాశం ఉంటుందన్నారు. అందుకు గాను ముందుగా కర్నూలు వారు https://forms.gle/1STUAB5Aq7LBr9gGA లో, ఆలూరు వారు https://forms.gle/SwB7N2tJFsfa7FZEA లింక్ లో సదరు వివరాలు నమోదు చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. నైపుణ్య అభివృద్ధి శిక్షణా అధికారి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ జాబ్ మేళాను యువత పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలన్నారు. జాబ్ మేళాలకు సంబంధించి ఎటువంటి సందేహాలు ఉన్న (కర్నూలు : ప్రశాంత్ 8142410410, మల్లికార్జున 9059290821), (ఆలూరు వీరేష్ 9010003132) నంబర్లకు సంప్రదించగలరని తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, ఇంఛార్జి డిఆర్ఓ చిరంజీవి, ఉపాధి కల్పన అధికారి దీప్తి, నైపుణ్య అభివృద్ధి శిక్షణా అధికారి శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కొన్ని వినతులు.



**(అఖండ భూమి) :** కర్నూలు నగరంలో 43 వ వార్డ్ పరిధిలో ఇందిరాగాంధీ నగర్, ఇల్లూరు నగర్ లలో ఉన్నటువంటి నిరుపేద కుటుంబంలోని పిల్లల చదువు కొరకు ఇందిరాగాంధీ నగర్లో ఉన్నటువంటి పోరంబోకు స్థలంలో కొట్టం వేసి పాఠశాలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, కొన్ని సంవత్సరాల తరువాత ప్రభుత్వం ఎయిడెడ్ పాఠశాలగా గుర్తించడం జరిగిందని, ఆ మధ్య కాలంలో అందులో టీచర్ గా పని చేస్తున్న ఒకరు 4 సెంట్ల స్థలాన్ని అక్రమంగా పట్టా చేయించుకున్నారని, ఈ విషయాన్ని పరిశీలించి సంబంధిత స్థలం అన్యాక్రాంతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ 43 వ వార్డ్ ప్రజలు కలెక్టర్‌కి అర్జీ సమర్పించారు. కోడుమూరు మండలం అమడగుంట్ల గ్రామంలోని గ్రామ పెద్దలు దేవుని పూజ పురస్కారల మేళ సేవల కొరకు నాయిబ్రాహ్మణులకు 25 సెంట్ల ఇనాం భూమిని ఇవ్వడం జరిగిందని, తరతరాల నుండి దేవుని సేవకు మేళము వాయిస్తున్నామని, ఇప్పుడు మేళము వాయించకుండా భూమిని సాగు చేసుకుంటున్నామని మా గ్రామ పెద్దలు మా భూమిని ఆక్రమించుకొనుటకు ప్రయత్నం చేస్తున్నారని మా భూమిని ఆక్రమించకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ కోడుమూరు మండలం అమడగుంట్ల గ్రామ ప్రజలు కలెక్టర్ కి అర్జీ సమర్పించారు. ఆలూరు పట్టణంలో 30 సంవత్సరాల కిందట యూనియన్ రిజిస్ట్రేషన్ చేసుకొని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పని చేస్తున్నటివంటి బస్ స్టాండ్ హమాలీ కార్మికుల పై కొత్తగా యూనియన్ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు దౌర్జన్యం చేసి దాడి చేయడం జరిగిందని కొత్తగా యూనియన్ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారి రిజిస్ట్రేషన్ రద్దు చేసి మాకు న్యాయం చేయాలని కోరుతూ ఏఐటీయూసీ ఆలూరు మండల సమితి వారు కలెక్టర్ కి అర్జీ సమర్పించారు.

# నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఇళ్ల నిర్మాణాల్లో పురోగతి సాధించాలి

**- ఉపాధి హామీ ద్వారా కుటుంబానికి వంద రోజులు పని కల్పించాలి**

**- ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీలో కర్నూలు జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానం**

**- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

కర్నూలు, సెప్టెంబర్ 02 **(అఖండ భూమి) :** నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఇళ్ల నిర్మాణాల్లో పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా హౌసింగ్ అధికారులను ఆదేశించారు. ఇళ్ళ నిర్మాణాలు, ఉపాధి హామీ పథకం అమలు, పారిశుధ్యం, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ షెడ్ల నిర్వహణ అంశాలపై స్పెషల్ ఆఫీసర్లు, డివిజన్, మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. మండల వారీగా స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవో లతో పురోగతిపై సమీక్షించారు ..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇళ్ళ నిర్మాణంలో జిల్లా చాలా వెనకబడి ఉందన్నారు. ఇళ్ళ నిర్మాణాలను వేగవంతం చేసి వంద రోజుల్లో నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. తొలుత రూఫ్ కాస్ట్, రూఫ్ లెవెల్ స్థాయిలో ఉండే ఇళ్ల నిర్మాణాలపై దృష్టి సారించి వాటిని పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు..బిల్లుల చెల్లింపులో ఇబ్బంది లేదన్నారు. ఎంపిడిఓలు, హౌసింగ్ ఈఈ, డిఈ, ఎఈ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లతో ఆర్డీవోలు ప్రతిరోజూ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షలు నిర్వహించి పురోగతి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. కోడుమూరు, సి.బెళగల్, గూడూరు, కోడుమూరు, ఎమ్మిగనూరు అర్బన్ లో ఇళ్ళ నిర్మాణాల్లో పురోగతి లేదని కలెక్టర్ తెలిపారు. ఆయా మండలాల ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్ లతో మాట్లాడి ఇళ్ళ నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆదేశించారు. వారపు లక్ష్యాలను కచ్చితంగా సాధించాలని స్పష్టం చేశారు.. స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు ఏఈలు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఈ అంశంపై పూర్తి దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. పత్తికొండ డివిజన్లో 120 మంది ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఉంటే 90 రోజుల్లో 130 మాత్రమే పూర్తి చేశారని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.. ఎంపీడీవో లు ఇంజనీరింగ్ అసిస్టెంట్ లతో రోజూ సమీక్ష నిర్వహించాలన్నారు.. వచ్చే వారం పురోగతి లేకుంటే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఉపాధి హామీలో భాగంగా ఇళ్ళ నిర్మాణాల్లో 90 పర్సన్ డేస్ కల్పన లో కూడా ఎంపిడిఓ లు దృష్టి పెట్టలేదని కలెక్టర్ పేర్కొన్నారు..పెన్షన్ పంపిణీ, హౌసింగ్, ఉపాధి హామీ పథకం అమలుపై ఎంపిడిఓ లు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. హౌసింగ్ కింద 90 పర్సన్ డేస్ కల్పించడంలో పురోగతి సాధిస్తే కుటుంబానికి 100 రోజుల




పనిదినాలు కల్పించే కూడా లక్ష్యాన్ని సాధించవచ్చని కలెక్టర్ తెలిపారు. ఉపాధి హామీ పనుల కల్పనకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ ఆదేశించారు. వెల్దుర్తి, కృష్ణగిరి, తుగ్గలి, కర్నూలు మండలం, ఆదోని మండలాల్లో ఉపాధి పనులు కల్పించడంలో వెనుకబడి ఉన్నారన్నారు. కుటుంబానికి వంద రోజుల ఉపాధి కల్పనలో కర్నూలు జిల్లా 25వ స్థానంలో ఉందని,ఒక కుటుంబానికి సగటున 29 పని రోజులు మాత్రమే పనులు కల్పించారన్నారు. ప్రతి కుటుంబానికి ఇంకా 71 రోజులు పనులు కల్పించే అవకాశం ఉన్నప్పటికీ ఎందుకు కల్పించలేకపోతున్నారని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు. ప్రత్యేక దృష్టి సారించి, పురోగతి చూపించాలని కలెక్టర్ ఎంపిడిఓ లు, ఏపిడి లను ఆదేశించారు.అవకాశం ఉన్న చోట హార్టికల్చర్ ప్లాంటేషన్ పెద్ద ఎత్తున చేపట్టే విధంగా హార్టికల్చర్, డ్వామా అధికారులు సమన్వయంతో ప్రణాళికలు రూపొందించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. చెత్త సంపద తయారీ కేంద్రాలను అక్టోబరు 2వ తేది నాటికి అన్ని వినియోగంలోకి తెచ్చేందుకు ఎంపిడిఓలు, ఈఓపిఆర్డి లు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి భూ సంబంధిత సమస్యలు ఏమైనా ఉంటే జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లాలన్నారు..పెన్షన్లకు సంబంధించి 2,42,583 మంది పెన్షన్ దారులు ఉండగా అందులో ఇప్పటివరకు 2,41,394 మందికి పెన్షన్లు పంపిణీ చేయడంతో కర్నూలు జిల్లా పెన్షన్ల పంపిణిలోనే మరోసారి రాష్ట్రంలో (99.47%) మొదటి స్థానంలో నిలిచిందన్నారు. ఇందుకు కృషి చేసిన పిడి డిఆర్డిఎ, సిబ్బంది, సచివాలయ సిబ్బందికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఈ నెల పెన్షన్ల పంపిణీలో కల్లూరు, గోనెగండ్ల, ఎమ్మిగనూరు(అర్బన్), వెల్దుర్తి, కోడుమూరు మండలాలు టాప్ 5 లో నిలిచాయని కలెక్టర్ అధికారులను అభినందించారు. ఇక ముందు కూడా ఇలాగే ప్రణాళికాబద్ధంగా పనిచేసి పంపిణీ లో జిల్లాను ముందుంచాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. జిల్లాలో చేస్తున్న శానిటేషన్, డ్రైనేజ్ పనులను చేసిన వెంటనే పిఆర్1 యాప్ లో ఫోటోలను ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలన్నారు. వర్షాలు బాగా వచ్చిన నేపథ్యంలో ప్రతి గ్రామంలో శానిటేషన్, డ్రైనేజ్ క్లీనింగ్, వర్షపు నీటి తొలగింపు,ఫాగింగ్, క్లోరినేషన్ పరీక్షలను నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల్లో ఎటువంటి సీజనల్ వ్యాధులు నమోదు కాకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ లో కర్నూలు జిల్లా టాప్

కర్నూలు **(అఖండ భూమి) :** వరుసగా రెండు నెలలు పెన్షన్ల పంపిణీలో అగ్రస్థానంలో కర్నూలు జిల్లాకర్నూలు, సెప్టెంబర్ 2: సెప్టెంబర్ మాసంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ లో 99.47 శాతంతో కర్నూలు జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానం లో నిలిచింది..కర్నూలు జిల్లాలో మొత్తం 2 లక్షల 42 వేల 583 పెన్షన్ లు ఉండగా అందులో 2 లక్షల 41 వేల 293 పెన్షన్ లను పంపిణీ చేసి జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచింది. గత ఆగస్టు మాసంలో కూడా పెన్షన్ల పంపిణీలో 98.03 శాతం తో జిల్లా రాష్ట్రంలో టాప్ లో నిలిచింది.. వరుసగా రెండు నెలలూ పెన్షన్ల పంపిణీలో జిల్లా అగ్రస్థానంలో నిలవడం విశేషం.. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు 50 మందికి ఒక పెన్షన్ పంపిణీ అధికారిని నియమించుకోవడం, పెన్షన్ దారులకు ముందుగా సమాచారం అందించడం వంటి ప్రణాళికా బద్ధమైన చర్యల వల్ల పెన్షన్ల పంపిణీలో జిల్లా అగ్రస్థానంలో నిలుస్తోంది.

# డ్రైనేజీ పనులు ప్రారంభించిన

**- ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.**



భద్రాచలం,సెప్టెంబర్ 02 (అఖండభూమి) భద్రాచలం ఐటిడిఏ రోడ్డు లో డ్రైనేజీ పనులను ప్రారంభించిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక వరద నీరు రోడ్ల పైకి రావడం వల్ల ప్రజలకు ఇబ్బంది పడుతున్నారని,ప్రతి ఒక్కరూ కూడా ఇల్లు కట్టుకునే సమయంలో డ్రైనేజీ కొరకు కొంత స్థలం కేటాయించి మిగతా స్థలంలో ఇల్లు నిర్మించుకోవాలని తెలియజేశారు.లేని పక్షంలో డ్రైనేజీ నిర్మించడానికి స్థలం లేక వర్షపు నీరు రోడ్ల పైకి వస్తుందని దానివల్ల అనేక ఇబ్బందులు,సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రావు, మండల నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, భోగాల శ్రీనివాస్ రెడ్డి, అరికెల తిరుపతిరావు, నర్రా రాము,భీమవరపు వెంకటరెడ్డి,రసమళ్ళ రాము తదితరులు పాల్గొన్నారు.

# వాగులు, వంకల వద్ద గట్టిగా నిఘా పెట్టండి

## పారిశుధ్య చర్యలు ముమ్మరం చేసి ఆరోగ్యవంత జిల్లాగా తీర్చిదిద్దండి పంట నష్టం పై ప్రాథమిక నివేదికలు ఇవ్వండి



నంద్యాల, సెప్టెంబర్ 02 **(అఖండ భూమి) :** భారీ వర్షాలతో వాగులు, వంకలు పొంగి బ్రిడ్జిలపై ప్రవహిస్తున్న నీటికిరువైపులా నిరంతర నిఘా ఉంచి రాకపోకలకు అనుమతించవద్దని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సెంటనరీ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా భారీ వర్షాలు, పిజిఆర్ఎస్, సంక్షేమ హాస్టళ్ల పనితీరు, ఈ–పంట, పారిశుద్ధ్యం, రక్షిత మంచినీటి సరఫరా తదితర అంశాలపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో బ్రిడ్జిలపై పారుతున్న నీటిలోకి రాకపోకలు నిలుపుదల చేసి ఇరువైపులా నిరంతర నిఘా ఉండాలని రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ప్రధానంగా నల్లమల్ల అటవీ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాల వల్ల శ్రీశైలం, నందికొట్కూరు నియోజకవర్గాలలోని అన్ని మండలాల్లో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయని నీరు నిల్వ ఉండకుండా బయటకు పంపేందుకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటూ... అక్కడి ప్రజానీకానికి సంబంధిత అధికారులు అందుబాటులో వుండి అత్యవసర సేవలు అందించాలన్నారు. వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలు, పండ్ల తోటలు, పశు నష్టాన్ని అంచనా వేసి ప్రాథమిక నివేదికలు అందజేయాలని వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులను ఆదేశించారు. వర్షాల వల్ల క్షేత్రస్థాయిలో జరిగిన నష్టాన్ని అంచనా వేసి ఇవ్వాలని అంకెల గారిడి ఇస్తే తాను ఒప్పుకోనని స్పష్టం చేశారు. జిల్లాలో ఇ-పంట నమోదు నత్త నడకగా నడుస్తోందని ఇప్పటికే పూర్తయింటే ప్రయోజనకరంగా ఉండేదని... నిర్ణీత గడువులోగానైనా పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని వ్యవసాయ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 27,203 మట్టి మిద్దెలు ఉన్నాయని... వర్షాల వల్ల పాక్షికంగా, పూర్తిగా దెబ్బతిన్న గృహాల నివేదికలు ఇవ్వాలని పంచాయతీ అధికారిని ఆదేశించారు. జిల్లాలో పారిశుద్ధ్య పరిస్థితులు అధ్వాన స్థితిలో ఉన్నాయని వర్షాల నేపథ్యంలో పారిశుద్ధ్య చర్యలు ముమ్మరం చేసి ఆరోగ్య జిల్లాగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఇంత పెద్ద ప్రభుత్వ యంత్రాంగం ఉండి వేంపెంట గ్రామంలో 30 డయేరియా కేసులు నమోదయ్యాయన్నారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈలు క్షేత్రస్థాయిలో అధ్వాన పరిస్థితిలో పనిచేస్తున్నారని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఒకరి మీద ఒకరు చెప్పుకోకుండా సమన్వయంతో పనిచేసి డయేరియాను నియంత్రణలోకి తెస్తూ ఇకపై ఏ ఒక్క కేసు నమోదైన ఉపేక్షించేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో ఉన్న 142 సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహార పదార్థాలు ఇవ్వడం లేదని ఆదివారం జరిగిన సంఘటన గుర్తు చేస్తూ ఇకపై ఏ హాస్టల్లోనైనా ప్రభుత్వ మెనూ ప్రకారం ఇవ్వకపోతే తీవ్రమైన కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. సంబంధిత హాస్టళ్లను ఆర్డీవోలు, తాసిల్దారులు, స్పెషల్ అధికారులు తరచూ తనిఖీలు నిర్వహిస్తూ వాస్తవ నివేదికలను ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఎ. పద్మజ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

## - పి.జి.ఆర్.ఎస్ వ్యవస్థను పటిష్టం చేసాం
## - అర్జీలను గడువు లోపు పరిష్కరించండి
## - అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



నంద్యాల, సెప్టెంబర్ 02 **(అఖండ భూమి) :** జిల్లా కేంద్రంలో పిజిఆర్ఎస్ వ్యవస్థను పటిష్టం చేశామని, ప్రజా సమస్యలపై వెంటనే స్పందించి వేగవంతంగా నాణ్యతతో పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సెంటినరీ హాలులో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం - (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. డిఆర్వో ఎ. పద్మజ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఉమామహేశ్వరి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతతో పరిష్కార మార్గాలు చూపాలని జిల్లా అధికారులను సూచించారు. కలెక్టరేట్లో పిజిఆర్ఎస్ సిస్టంను పటిష్టం చేశామని... ముఖ్యమంత్రి కార్యాలయం నుండి కూడా సిబ్బందికి శిక్షణ ఇచ్చారని ఈ మేరకు ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యానికి తావు లేకుండా నిర్ణీత కాల పరిమితిలోగా పరిష్కార మార్గాలు చూపాలన్నారు. దరఖాస్తులు ఎట్టి పరిస్థితుల్లోనూ బియాండ్ ఎస్ ఎల్ ఏ లోకి వెళ్లకుండా చూడటంతో పాటు రీఓపెన్ కాకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జీల పరిష్కారంలో అలక్ష్యం చేయకుండా అర్జీదారులు సంతృప్తిపరిచేలా చూడాలని అధికారులకు సూచించారు. పిజిఆర్ఎస్ లో కొన్ని సమస్యలు 1)కొలిమిగుండ్ల మండల గ్రామ వాస్తవ్యులు సురేష్ తాను నిరుద్యోగినని గత పది సంవత్సరాలుగా గ్రామ పొలిమేర సర్వే నెంబర్ 322 లో వున్న ఐదు ఎకరాల భూమిలో 10 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నానని... సర్వే చేయించి పట్టా, పాస్ బుక్ మంజూరు చేయగలరని జిల్లా కలెక్టర్ గారికి దరఖాస్తు సమర్పించుకున్నారు. 2)బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామస్తుడైన పి.బాలస్వామి తన పూర్వీకుల ఆస్తి వారసత్వముగా సక్రమించిందని గ్రామ సర్వేనెంబర్ 511 లో 3.22 ఎకరాలలో 0.48 ఎకరాల భూమి తనకు వస్తుందని, సంబంధిత భూమి ఎండోమెంట్ వారి ఆధీనంలో ఉందని ఎండోమెంట్ ద్వారా ఎన్వోసీ ఇప్పించగలరని కలెక్టర్ గారికి దరఖాస్తు సమర్పించుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో 76 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# వర్షాలకు దెబ్బతిన్న నష్ట వివరాల నివేదికలు ఇవ్వండి

## - టెలికాన్ఫరెన్స్ లో అధికారులను ఆదేశించిన రాష్ట్ర రోడ్లు భవనాలు,
## - మౌలిక సదుపాయాలు పెట్టుబడుల శాఖ మంత్రి బి.సి. జనార్ధన్ రెడ్డి

నంద్యాల, సెప్టెంబర్ 02 (అఖండ భూమి) : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన కారణంగా జిల్లాలో రెండు రోజులు పాటు కురిసిన భారీ వర్షాలకు 11, 238 హెక్టార్లలో పంట నష్టం వాటిల్లిందని అధికారులు ప్రాథమిక అంచనా వేశారని రాష్ట్ర రోడ్లు భవనాలు, మౌలిక వసతులు శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర సచివాలయం నుండి టెలికాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, సంబంధిత అధికారులతో మంత్రి సమీక్షించారు. జిల్లాలో భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలు, రోడ్లు, శిలావస్థలో ఉన్న మట్టి మిద్దెలు, పారిశుధ్య చర్యలు తదితర అంశాలపై మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

వర్షాలు కొనసాగుతుండడంతో నష్ట తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉందని జరిగిన నష్టాన్ని అంచనా వేసి వాస్తవ నివేదికలు అందజేయాలని మంత్రి ఆదేశించారు. వర్షాలకు గ్రామాలలో 6 పక్కా ఇళ్ళు పూర్తిగా, 43 గృహాలు పాక్షికంగా దెబ్బతిన్నాయన్నారు. జిల్లాలో 2 గొర్రెలు మృత్యువాత పడ్డాయని మంత్రి తెలిపారు. పాములపాడు మండలం వేంపేట గ్రామంలో డయేరియా కేసులు పెరగకుండా 24 గంటల పాటు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని మెడికల్ అధికారులను మంత్రి ఆదేశించారు. జిల్లాలో కుందు మద్దిలేరు, పాలేరు వాగుల ప్రవాహాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ పరివాహక ప్రాంతాల్లో మునిగిన పంటల నష్టాన్ని అంచనా వేయాలని మంత్రి అధికారులు ఆదేశించారు.



మట్టిమిద్దెలు ఉన్న గ్రామాలలో ప్రాణ నష్టం జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. వర్షాలతో దెబ్బతిన్న రహదారులపై నష్ట వివరాలను సేకరించి నివేదికలు ఇవ్వాలని ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ అధికారులను మంత్రి ఆదేశించారు. దోమల నివారణ, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్ట చర్యలు తీసుకుంటూ పారిశుద్ధ్య పనులు ముమ్మరం చేయాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో నెలకొన్న అకాల వర్షాలపై మంత్రి సమీక్ష వరద తీవ్రత ఎక్కువగా ఉన్న ఎన్టీఆర్, గుంటూరు, పశ్చిమగోదావరి, పల్నాడు జిల్లాల అధికారులతో సమీక్ష నిర్వహించి తీసుకోవాల్సిన వరద సహాయక చర్యలను ముమ్మరం చేయాలని రాష్ట్ర రోడ్లు భవనాలు, మౌలిక వసతులు, పెట్టుబడుల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా 1000 కిలోమీటర్ల రహదారులు దెబ్బతిన్నాయని ఆర్ అండ్ బి అధికారులు ప్రాథమికంగా నిర్ణయించారన్నారు. తీవ్ర వరద ప్రభావిత జిల్లాల్లో నిరంతరం అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ రవాణాకు ఆటంకం లేకుండా యుద్ధ ప్రాతిపదికన మరమ్మతు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వరద నష్టంపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించి నివేదికలు ఇవ్వాలన్నారు. లోతట్టు ప్రాంతాలలో వరద నీటితో దెబ్బతిన్న వంతెనల ప్రదేశాలలో ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయ మార్గాలకు చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు

# ముఖ్యమంత్రి సహాయనిధికి లక్ష రూపాయల చెక్కు



నంద్యాల, సెప్టెంబర్ 02 **(అఖండ భూమి) :** రాష్ట్రంలో ఇటీవల కురిసిన వర్షాలు, వరదల కారణంగా. అనేక కుటుంబాలు నిరాశ్రయులయ్యారు. వరద బాధితుల సహాయార్థం జంబులయ్య మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వర్ధం శెట్టి విద్యావతి ముఖ్యమంత్రి సహాయనిధికి లక్ష రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ గారికి అందజేశారు. సోమవారం కలెక్టరేట్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారికి వరద బాధితుల సహాయార్థం మానవతా దృక్పథంతో లక్ష రూపాయల చెక్కును చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అందచేశారు.

# డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా మొక్కలు

## నాటిన జనసేన పార్టీ కడియం గ్రామ కమిటీ నాయకులు.



కడియం **(అఖండ భూమి) :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా నిన్న సోమవారం జనసేన పార్టీ కడియం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో వనమహోత్సవం జరిగినది. ఈ సందర్భంగా విరివిగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపిపి వెలుగుబంటి సత్య వరప్రసాద్, సిఐ అల్లు వెంకటేశ్వర్రావు.

# దివంగత మహానేత వైఎస్ఆర్ కు ఘన నివాళులు

## 15వ వర్ధంతి సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు



వేపాడ సెప్టెంబర్ 2:- దివంగత మహానేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 15వ వర్ధంతి వేడుకలు వేపాడలో సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముమ్ములూరి జగ్గిబాబు సారథ్యంలో జరిగిన వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వేపాడ సంతబయలలో గల వైఎస్ఆర్ విగ్రహం వద్ద జరిగిన వేడుకల్లో డిసిసిబి మాజీ ఛైర్మన్ వేచలపు వెంకట చినరామునాయుడు, జెడ్పీటీసీ సభ్యులు ఎస్ అప్పారావు, ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు,సర్పంచులు మురిపిండి గంగరాజు, గొంప వేమనరాము, కోలా సతీష్, ఎంపీటీసీ సభ్యులు ఆకుల సత్యనారాయణ, పార్టీ సీనియర్ నాయకులు గండి శ్రీరామమూర్తి, వాుగ్గిన శ్రీనివానరావు, నిరుజోగి శ్రీనివాసరావు,వంటాకు భాస్కరరావు, జనపరెడ్డి హరిబాబు, దేబార్కి అప్పారావు,ఆదిరెడ్డి ముత్యాల నాయుడు, మెలిపాక రమణ, కెర్రు దేముడు, ఆతవ నాగరాజు, దేబార్కి కిరణ్ , చామంతుల గంగాధర్, సీతంపేట దొరబాబు, దండుపాటి సత్తిబాబు,బోజంకి శ్రీనివాసరావు, శానాపతి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డిప్యూటీసిఎం పవన్ కళ్యాణ్ జన్మదినవేడుకలు

## దాతల సహకారంతో 250 మొక్కలు పంపిణీ



వేపాడ సెప్టెంబర్ 2:- జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, డిప్యూటీ సిఎం కొనెదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు సోమవారం మండల కేంద్రం వేపాడలో ఘనంగా నిర్వహించారు. మండల జనసేన పార్టీ అధ్యక్షుడు సుంకర అప్పారావు, పార్లమెంటు ఎగ్జిక్యూటివ్ మెంబర్ జొన్నపల్లి సత్తిబాబుల సారథ్యంలో స్థానిక టీడీపీ నాయకురాలు గుమ్మడి భారతి తదితరులు పాల్గొని ముందుగా కేక్ ను కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. అలాగే జనసేన పార్టీ యువత ఆద్వర్యంలో పలువురు దాతల సహకారంతో సమకూర్చిన 250 మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు కోళ్ల కన్నయ్యదొర, రామేల శివాజీ, దువ్వార ఈశ్వరరావు, గోకేడ గోపీ, వెలుగుల అఖండ వర్మ, ఉల్లి అప్పలరాజు, సేనాపతి దేవుళ్ళు, పట్రాన శంకరరావు, రెడ్డి మహేష్, కె. చిన్నంనాయుడు, మజ్జి ప్రసాద్ తదితరుల సహకారంతో జనరంజకంగా కార్యక్రమం నిర్వహించారు.

# పట్టణ ప్రజలు వర్షల వల్ల ఇబ్బందులు ఉంటే కింది నంబర్ లను సంప్రదించండి

## మున్సిపల్ ఛైర్ పర్సన్ జక్కుల శ్వేతా శ్రీధర్.



బెల్లంపల్లి సెప్టెంబర్ 02(అఖండ భూమి):బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట స్వామి ఆదేశాల మేరకు బెల్లంపల్లి పట్టణ ప్రజలకు ముఖ్య సూచన ,గత రాత్రి నుండి కురుస్తున్న అకాల వర్షాలను దృష్టిలో పెట్టుకొని వాతావరణ శాఖ వారి సూచనల మేరకు ఇంకా 72 గంటలు అంటే (3)మూడు రోజులు వర్షాలు ఉన్నాయని తెలపడం జరిగింది.కావున బెల్లంపల్లి పట్టణ ప్రజలు వర్షాల వల్ల ఇబ్బందులు పడకూడదని,ఎవరికైనా ఇబ్బంది ఉన్నవాళ్లు అంటే వరద నీరు ఇంట్లోకి రావడం లేదా కాలనీ రోడ్డు అంతా కూడా నీటితో మునిగిపోవడం, ఎవరిదైనా పాత ఇల్లు ఉంటే ప్రమాదం సంభవించి ఇల్లు కూలడం అటువంటి సంఘటనలు సంభవించినప్పుడు ఈ యొక్క క్రింద తెలిపిన మాన్సూన్ ప్రిపేర్ ఎమర్జెన్సీ స్పెషల్ టీమ్స్ సభ్యులు నంబర్స్ కి ఫోన్ చేయగలరు మీరు ఎమర్జెన్సీ గా ఫోన్ చేయవలసిన ఫోన్ నెంబర్స్ జూనియర్ అసిస్టెంట్ జీ. సునీల్:9059656346,ఆర్. శ్రీనివాస్,శానిటేషన్ జవాన్,: 8074296900, బి.ఇంద్ర పాల్,శానిటేషన్ జవాన్: 9603827435, రామస్వామి,శానిటేషన్ జవాన్: 8106606801,కు ఫోన్ చేయగలరు.అలాగే వాటర్ సప్లైగురించి ఎన్. సందీప్ (ఎం.ఏ.ఈ.ఈ) సెల్ :7780442932, టీ.రాజారాం సింగ్,( వాటర్ సప్లై మేస్త్రి): 9100992159,మున్సిపల్ స్ట్రీట్ లైట్స్ యొక్క కరెంటు వైర్లు ఊడిపోవడం లాంటి ఇబ్బంది ఉన్నవాళు లైటింగ్ సిబ్బంది ఈ.రాజ మొగిలి: 8106608344,స్వామి: 9133658580,ఎన్ కే. యాకూబ్, %షవశ్రీశ్రీ% 9701404108, పీ.సుమన్ లకు ఫోన్ చేయగలరు. మరియు శిథిలావస్థలో ఉన్నటువంటి ఇండ్ల గురించి లేదా ఏదైనా డ్యామేజ్ జరిగిన దాని గురించి టౌన్ ప్లానింగ్ సిబ్బంది చంద్రశేఖర్,( టీపీవో),సెల్: 9505482432, ఆర్.రాజశేఖర్,జూనియర్ అసిస్టెంట్,సెల్: 95052203859,ఐ.కుమార్, చైన్ మేన్,సెల్ : 9550636921,ఇప్ప కమల్ కుమార్ (కంట్రోల్ రూమ్ ఇంచార్జి), సెల్: 9052203859 లకు ఫోన్ చేయగలరు.అందువల్ల బెల్లంపల్లి పట్టణ ప్రజలు ఈ అకాల వర్షానికి జాగ్రత్తగా ఉండాలని మున్సిపల్ పాలకవర్గం తెలియజేయడం జరుగుతుంది.అదేవిధంగా ఛైర్ పర్సన్,మున్సిపల్ కమిషనర్,వైస్ చైర్మన్,కౌన్సిల్ సభ్యుల,కో-ఆప్షన్స్ సభ్యులకు అందరికీ ఫోన్ చేయగలరని కోరారు...

# దబ్బిరాజుపేటలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

## విజయవంతంగా రక్తదాన శిబిరం



వేపాడ సెప్టెంబర్ 2:- మండలంలోని దబ్బిరాజుపేట గ్రామంలో మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శానాపతి వెంకటేష్, జనసైనికుల సారథ్యంలో రాష్ట్ర డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే తలసేమియా పిల్లల కోసం జనసైనికులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 20మంది జనసేన, టీడీపీ యువత రక్తదానం చేశారు. అలాగే 16వేల వ్యయంతో గ్రామంలో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ ను కూడా జనసైనికులు ప్రారంభించారు. అలాగే గ్రామానికి చెందిన వైకే నాయుడు, ఏడువాక తాత బాబులు ఆర్వో ప్లాంట్ ఏర్పాటుకు 8వేల రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అధ్యక్షుడు సుంకర అప్పారావు, మండల నాయకులు , గ్రామ పెద్దలు, టీడీపీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.